



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 311, పేజీలు - 08

ఆదివారం, మార్చి 30, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## మంత్రివర్గ విస్తరణపై మారిన హైకమాండ్ ఆలోచన.?

### - కొత్త ఫార్ములా అమలు చేయబోతుందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ లో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. మంత్రివర్గ విస్తరణ పైన నిర్ణయానికి వచ్చిన పార్టీ హైకమాండ్ కు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. ఏప్రిల్ 3న మంత్రివర్గ విస్తరణ కు దాదాపు ముహూర్తం ఖరారైంది. కొత్త మంత్రుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. సామాజిక – జిల్లా సమీకరణాల ఆధారంగా మంత్రుల లిస్టు ఫైనల్ చేస్తున్నారు. కాగా, తుది ఎంపికలో వస్తున్న తాజా సమస్యలతో పార్టీ నాయకత్వం వ్యూహం మార్చింది. కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. దీంతో, తుది జాబితాలో పేర్లు మారే అవకాశం కనిపిస్తోంది.

**- మంత్రివర్గ విస్తరణ**

తెలంగాణ మంత్రివర్గ కూర్పులో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో జాబితా ఖరారు అయినట్లు ప్రచారం సాగుతోంది. అయితే, జాబితాలో ఇంకా మార్పులు చేర్పులు కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీలో మంత్రి పదవి ఆశిస్తున్న వారు ఢిల్లీలోని పార్టీ ముఖ్య నేతలను కలుస్తున్నారు. అవకాశం కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణతో పాటుగా పీసీసీ కార్యవర్గం, నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ హైకమాండ్ తుది కసరత్తు చేస్తోంది. కాగా తమకు మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం వివరిస్తూ కొందరు నేతలు ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో, హైకమాండ్ ఆలోచనలో మార్పు కనిపిస్తోంది.

**- రేవంత్ ఛాయిస్**

ప్రస్తుతం రేవంత్ మంత్రివర్గంలో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అన్ని భర్తీ చేయకూడదని పార్టీ నిర్ణయించింది. మంత్రుల పేర్లు ఖరారు తరువాత అవకాశం రాని వారు తీసుకునే నిర్ణయాలు ఏ విధంగా ఉంటాయో అంచనా వేస్తోంది. అందులో భాగంగానే ఒకటి, రెండు స్థానాలు ఖాళీగా ఉండే లా ఆలోచన చేస్తోంది. నాలుగు స్థానాలు మాత్రమే భర్తీ చేయాలని భావిస్తోంది. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న ఆరు స్థానాలకు 30 మంది పోటీపడుతున్నారు. పార్టీ ముఖ్య నేతల నుంచి మంత్రి వర్గంలో అవకాశం కల్పించటం పైన పార్టీ నాయకత్వం పేర్లు సేకరించింది. అందులో భాగంగా సీఎం ఇచ్చిన జాబితాలో సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్ పేర్లు ఉన్నట్టు పార్టీలో ప్రచారం సాగుతోంది. ఉత్తమ్ జాబితాలో ఆయ న భార్య పద్మావతి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, దొంతి మాధవరెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్ పేర్లు ఉన్నట్టు సమాచారం.

2లో..

## ఛత్తీస్గఢ్లో భారీ ఎన్కౌంటర్

### - 17మంది నక్సల్ హతం



**ఛత్తీస్గఢ్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో 11మంది మహిళలు సహా రూ.25లక్షల రివార్డు ఉన్న ఒక వ్యక్తి ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డట్లు చెప్పారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అంతకుముందు, సుక్మాలో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా సంస్థలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని

2లో..

## హైదరాబాద్ లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

### - ఖర్చుకు వెనకాడొద్దన్న రేవంత్ - అధికారులకు కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం ప్రజలకు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ పరిధిలో 49 రోడ్ల నిర్మాణం విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలు విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలని అధికారులకు సూచించారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని చెప్పారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.
ఇదిలా ఉండగా ప్రవాసీ మిత్ర సంస్థ "రేవంత్ సర్కారు – గల్ఫ్ భరోసా" పేరుతో

2లో..

## 43 ఏళ్లలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం

### - కార్యకర్తలకు జన్మంతా రుణపడి ఉంటానన్న చంద్రబాబు

**- తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భా దినోత్సవం**

**- కోటి సభ్యత్వాలు చేయడం అసాధారణ రికార్డ్ - టీడీపీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష అన్నారు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. 'తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ప్రజానికానికి, అభిమానులకు నా ధన్యవాదాలు. వివిధ వర్గాల ప్రజలు రకరకాల పండుగలు జరుపుకుంటారు. కానీ అన్నివర్గాల వారు జరుపుకునే పండుగ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. నాలుగు దశాబ్దాలుగా పార్టీతో నడుస్తున్న నాయకులు, కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఏ పార్టీకి లేనటువంటి సిద్ధాంతాలతో మనం ముందుకెళ్తున్నాం. పదవులు, అధికారం కోసం కాకుండా తెలుగుజాతిని అన్ని విధాలా మందుంచాలన్న లక్ష్యంతో ప్రజలే ముందు అనే విధంగా పని చేస్తున్నాం. తెలుగుదేశం పార్టీ ప్రజల కష్టాల నుంచి ఆవిర్భవించింది. ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు. నేను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిచాను. రోజురోజుకూ టీడీపీ బలోపేతమవడానికి కార్యకర్తలే కారణం. పసుపు జెండా అంటే ఒక స్ఫూర్తి' అన్నారు. 'టీడీపీ ఆవిర్భావం ముందు, ఆ తర్వాత అన్న విధంగా తెలుగుజాతిని చూడాలి. సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి వెనకబడిన వర్గాలకు అండగా నిలబడ్డాం. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి

2లో..

## టీడీపీ ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది


### - తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిదన్న రామ్మోహన్‌నాయుడు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను ఆ పార్టీ ఎంపీలు ఢిల్లీలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో నిర్వహించిన వేడుకల్లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సహా టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ "ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు దార్శనికత, లోకేశ్ పట్టుదల, కార్యకర్తల కష్టం వల్ల టీడీపీ దేశంలోనే కీలకపాత్ర పోషించే స్థితికి చేరింది. ఎలాంటి కష్టాలు వచ్చినా టీడీపీ తట్టుకొని నిలబడింది. చంద్రబాబు నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకెళు తున్నాం. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న పార్టీ తెలుగుదేశం. తెలుగుదేశం పార్టీ మాకు కన్నతల్లి వంటిది. ఎన్నో సవాళ్లు, కష్టాలను అధిగమిస్తూ ముందుకెళు తున్నాం. దేశ రాజకీయాల్లోనే టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది. తెలుగువాళ్లు ఎక్కడున్నా పార్టీ

2లో..

## వెయ్యి కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లు రూ. 1,000 కోట్ల మైలురాయిని దాటాయి. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై ఒకేసారి చెల్లింపునకు (వన్ టైమ్ సెటిల్మెంట్ – ఓటీఎస్) తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. పురపాలక శాఖ జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90 శాతం రాయితీ ఇవ్వడంతో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటి వరకు రూ. 1,010 కోట్ల మేర ఆస్తి పన్ను వసూలైనట్లు

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

### - పోలీసుల ఎదుట శ్రవణ్ రావు హాజరు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న శ్రవణ్ రావును పోలీసులు ఆరు గంటల పాటు ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు బయటపడినప్పుడు ఆయన విదేశాలకు వెళ్లారు. ఆ తర్వాత అరెస్టు భయంతో తిరిగి రాలేదు. ఇటీవలే ఆయనకు సుప్రీంకోర్టు నుంచి ఊరట లభించిది. అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇచ్చింది. అయితే విచారణకు సహకరించాలని స్పష్టం చేసింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించే రెండు రోజుల్లో ఇండియాకు వచ్చి విచారణకు హాజరు అవుతారని ఆయన తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులు వెంటనే నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ప్రకారం ఆయన పోలీసు ఎదుట హాజరు కావాల్సి ఉండటంతో శనివారం ఉదయమే ఆయన విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చారు. ఆ తర్వాత పోలీసుల ఎదుట హాజరయ్యారు. ఆరు గంటల పాటు శ్రవణ్ రావును పోలీసులు

2లో..

## మయన్మార్ లో 1,600 దాటిన భూకంప మృతుల సంఖ్య



2లో..

## కొడంగల్ అభివృద్ధికి ఎవరూ హైదరాబాద్ రావొద్దు

### - చిట్టీ రాసిస్తే కొడంగల్ వచ్చి పనులు పూర్తి చేస్తానన్న సీఎం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొడంగల్ అభివృద్ధి కోసం ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని, ఒక లేఖ రాసిస్తే తానే స్వయంగా కొడంగల్‌కు వచ్చి పనులన్నీ పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడికే వస్తాయని ఆయన హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రజలు వెళ్లి ఎవరినో, ఏదో అడగాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తన కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలకు శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు పాలించే శక్తిని ప్రసాదించింది కొడంగల్ ప్రజలే అని అన్నారు. కొందరికి అధికారం కోల్పోయినందుకు దుఃఖం ఉండవచ్చుని, అలాంటి వారిని పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. ముస్లిం సామాజిక వర్గానికి ఎక్కువ అవకాశాలు

2లో..

## ఎవరు అడ్డుపడ్డా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

- త్వరలో వక్ఫ్ బోర్డు సవరమ బిల్లు ఆమోదం పొందుతుందన్న బండి సంజయ్
- ముస్లిం సమాజం, మేధావులు ఈ బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని వెల్లడి
- ఈ బిల్లును మతం కోణంలో చూడవద్దని విజ్ఞప్తి

2లో..





# ఛత్తీస్గఢ్లో భారీ ఎన్కౌంటర్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్ మాధ్యమంలో పోస్ట్ చేశారు. ఆయుధాలు మార్పును తీసుకురాలేవని, కేవలం శాంతి, అభివృద్ధితోనే మార్పు సాధ్యమని హితవు పలికారు. అనంతరం మరో నక్సలైట్ కూడా మృతిచెందినట్లు అధికారులు అప్డేట్ ఇచ్చారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో శుక్రవారం పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. శనివారం ఉదయం కూడా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుండగా కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఈ క్రమంలోనే ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్ (డీఆర్జీ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఇరువర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఘటనాస్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ సుందర్రాజ్ తెలిపారు. ఘటనాస్థలంలో ఏకే-47 రైఫిల్, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, పాయింట్ 303 రైఫిల్, రాకెట్ లాంచర్, బారెల్ గ్రెనేడ్ లాంచర్, పేలుడు పదార్థాలతో పాటు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని నిశ్చయించుకున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. సుక్మాలో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని ఎక్స్ మాధ్యమంలో పోస్ట్ చేశారు. అడవుల్లో ఆయుధాలతో ఉన్నవారికి విజ్ఞప్తి చేసిన అమిత్ షా ఆయుధాలు మార్పును తీసుకురాలేవని పేర్కొన్నారు. కేవలం శాంతి, అభివృద్ధితోనే మార్పు సాధ్యమని హితవు పలికారు. మావోయిస్టులు లేని దేశంగా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించిన తర్వాతే ఛత్తీస్గఢ్లో యాంటీ నక్సలిజం ఆపరేషన్స్ ముమ్మరంగా జరుగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోనే ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో 132 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇక తాజాగా ఎన్కౌంటర్ ఈ ఏడాదిలోనే జరిగిన జరిగిన మూడో భారీ ఆపరేషన్.

# హైదరాబాద్ లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

రూపొందించిన డాక్యుమెంటరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గల్ఫ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తూ ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో ఈ డాక్యుమెంటరీని రూపొందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, ప్రవాసీ మిత్ర ప్రతినిధులు మంద భీమ్ రెడ్డి గారు, పి. సునీల్ కుమార్ రెడ్డి , చెన్నమనేని శ్రీనివాసరావు గారితో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. శుక్రవారం గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన 66 మంది భారతీయుల కుటుంబాలకు సహాయం అందించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ప్రకారం ప్రభుత్వంలో అధికారిక స్థాయిలో రూ.3.30 కోట్ల ఎక్స్ గ్రేషియాను విడుదల చేశారు. ఈ మొత్తం ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయబడింది. ఈ నిధులను తమ బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి తెలిపారు.

# 43 ఏళ్లలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం

కిలో బియ్యం, పెన్షన్, జనాతా వస్త్రాలు, పక్కా ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. దేశంలో సంక్షేమ యుగాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆరే. తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించడంతో పాటు మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆస్తిలో వాటా హక్కు కల్పించింది టీడీపీ. టెక్నాలజీని అందిపుచ్చుకుని అవకాశాలు సృష్టించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా ఉండి జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించింది. ఇది మన తెలుగుజాతికి గర్వకారణం. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడ్డామంటే దీనికి కార్యకర్తల త్యాగాలు, పోరాటేలా కారణం. 2019 తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరిపుంలు, అరెస్టులు వంటి చర్యలతో భయోత్పాతం సృష్టించిన కార్యకర్తలు జెండా వదల్లేదు. గొంతుపై కత్తిపెట్టి చంపుతామన్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారంటే అలాంటి కార్యకర్తలు ఉండటం పార్టీకే గర్వకారణం' అన్నారు చంద్రబాబు. '43 ఏళ్ల చరిత్రలో ఎంతో మంది నాయకులను పోగొట్టుకున్నాం. పరిటాల రవి, ఎర్రన్నాయుడు, లాల్ జాన్ బాషా, బాలయోగి, కోడెల శివప్రసాద్ లాంటి గొప్ప నాయకులను కోల్పోయాం. త్యాగాలు, పోరాటాలు టీడీపీకి కొత్తకాదు. ఏం చేసినా రాష్ట్రం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ కేడర్ నిలబడ్డారు. ఈసారి మహానాడును కడపలో నిర్వహించబోతున్నాం. పేదలకు అండగా నిలవాలని ఎన్టీఆర్ ఎప్పుడూ అంటుండేవారు. ఆ ఆశయ సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా బాగున్నవారు అట్టడుగున ఉన్నవారికి సహకారం అందించి పైకి తీసుకురావడం. కోటి సభ్యత్వాలు అనేది అసాధారణ రికార్డ్. దేశంలోనే తొలిసారి పార్టీ సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం. కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాకంక్షలు తెలపడమే కాదు వారికి జన్మంతా రుణపడి ఉంటాను. పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా. కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష. తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమే' అన్నారు. చంద్రబాబు ఆవిర్భావ దినోత్సవంపై ఎక్స్‌లో స్పందించారు. 'తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'తెలుగుదేశం కుటుంబ సభ్యులకు' శుభాకాంక్షలు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ. 'అన్న' నందమూరి తారకరామారావు గారి దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా. తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా. రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా, మన పసుపు జెండా!' అంటూ ట్వీట్ చేశారు. 'దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ చారిత్రాత్మక దినమైన నేటి రోజున ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నాను. జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్!' అన్నారు చంద్రబాబు.

# వెయ్యి కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

పురపాలక శాఖ వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తి పన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలక శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మార్చి 30, 31 తేదీల్లో సెలవు దినాలు అయినప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది.

# కొడంగల్ అభివృద్ధికి ఎవరూ హైదరాబాద్ రావొద్దు

ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీయే అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తన కొడంగల్ పర్యటనలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

**- రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది రోజున సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కొత్త సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# కీలక మలుపు

ప్రశ్నించి పంపేశారు. మళ్లీ పిలుస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇప్పటికైతే ఆయనకు అరెస్టు నుంచి రక్షణ ఉంది. ఓ న్యూస్ చానల్ యజమానిగా ఉన్న ఆయన ట్యాపింగ్ విషయంలో కీలకపాత్ర పోషించారని చెబుతున్నారు. సర్వర్ ఐ న్యూస్ ఆఫీసులోనే పెట్టారని పోలీసు అభియోగం. వీటన్నిటితో పాటు ట్యాపింగ్ పరికరాలను సేకరించడం దగ్గర నుంచి ఇతర విషయాలపై ప్రశ్నించినట్లుగా చెబుతున్నారు. అయితే ఆయన ఏం సమాధానం ఇచ్చారో స్పష్టత లేదు. విదేశాలకు పారిపోవడానికి కారణంపై వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించారు. మరో నిందితుడు ప్రభాకర్ రావు కూడా ముందస్తు బెయిల్ ఇస్తే తాను కూడా విచారణకు హాజరవుతానని హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ వాయిదా పడింది. రిలీఫ్ లభిస్తే ఆయన కూడా వచ్చే అవకాశం ఉంది. వీరిద్దరిపై ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారని చెబుతున్నారు. రిస్క్ ఎందుకని ఇక్కడకు వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. శ్రవణ్ రావు ఏదైనా కీలక సమాచారం ఇచ్చి ఉంటే ట్యాపింగ్ కేసులో మరో అడుగు ముందుకు పడే అవకాశం ఉంది. ట్యాపింగ్ కేసులో పలువురు పోలీసు అధికారులు చాలా కాలం జైల్లో ఉన్నారు. డీఎస్పీ ప్రణీత్ రావు అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిపక్ష నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా, రియల్ ఎస్టేట్ పెద్దలకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశానని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. ఈ సమాచారాన్ని అప్పటి ఎస్పీ స్థాయి అధికారుల నుంచి ఎస్ఐబీ చీఫ్ వరకూ అందరికీ అందజేశానని కొందరు నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశానని తెలిపారు. చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధుల వాట్సాప్ ఛాటింగ్స్ పై నిఘా పెట్టాను. ఫోన్ ట్యాపింగ్ సమాచారాన్ని అధికారులకు ఇచ్చా. అప్పటి ఎస్ఐబీ మాజీ చీఫ్ ఆదేశాలతో మొత్తం డేటాను ధ్వంసం చేశానని సెల్ ఫోన్స్, హార్డ్ డిస్కులతో పాటు వేలాదిగా పత్రాలు ధ్వంసం చేశానని ప్రణీత్ రావు వాంగ్మూలం ఇచ్చారు.

# మయన్మార్ లో 1,600 దాటిన భూకంప మృతుల సంఖ్య

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మయన్మార్, థాయిలాండ్ దేశాల్లో నిన్న సంభవించిన భూకంపాలు బీభత్సం సృష్టించాయి. ముఖ్యంగా మయన్మార్ లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నకొద్దీ శిథిలాల కింద నుంచి మృతదేహాలు బయటపడుతున్నాయి. మయన్మార్ లో అధికారిక గణాంకాల ప్రకారం భూకంప మృతుల సంఖ్య 1,644కి పెరిగింది. శనివారం 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి 2,500 మందికి పైగా గాయపడ్డారు. శిథిలాల కింద ఇంకా వందలాది మంది చిక్కుకుని ఉన్నారని అధికారులు చెబుతున్నారు. మయన్మార్ లో భూకంపం ధాటికి రోడ్లు, వంతెనలు ధ్వంసమయ్యాయి. అటు, థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో భూకంపం ప్రభావంతో 10 మంది మృతి చెందారు. బ్యాంకాక్ లో ఓ బహుళ అంతస్తుల భవనం కూలిపోగా వందమంది కార్మికులు గల్లంతయ్యారు.

# టీడీపీ ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది

అక్కున చేర్చుకుంటోంది. విజన్ -2047 స్వర్ణాంధ్రతో కొత్త అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. 9 నెలల కాలంలో రాష్ట్రానికి కేంద్రం సహకారం అందిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు కొత్త వెలుగు చూస్తున్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాం. కార్యకర్తలే పార్టీని నడిపించే రథసారథులు" అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

**- ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం**

రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. టీడీపీ నేతలు, శ్రేణులు టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలు వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. 'అన్న' నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమని అన్నారు. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమని చంద్రబాబు కొనియాడారు.

## ఎవరు అడ్డుపడ్డా వక్ఫ్ బోర్డు

# సవరణ బిల్లు ఆగదు

కరీంనగర్ (ప్రశ్న న్యూస్) మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సహా ఎవరు అడ్డుపడ్డా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అతి త్వరలోనే పార్లమెంట్ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదించడం తథ్యం అని అన్నారు. భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మజ్లిస్ దేశద్రోహ పార్టీగా బండి సంజయ్ అభివర్ణించారు. మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ మేరకు కరీంనగర్ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కున్నా. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు కృషి చేస్తా. వక్ఫ్ బోర్డు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నారు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పెట్టారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహానా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహానా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు. దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది" అని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు.

## మంత్రివర్గ విస్తరణపై మారిన

# హైకమాండ్ ఆలోచన.?

**- తుది జాబితాలో**

ఇక భట్టి విక్రమార్క జాబితాలో వాకిటి శ్రీహరి, ప్రేమ్‌సాగర్‌రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలునాయక్, దొంతి మాధవరెడ్డి పేర్లు ఉన్నట్టు చెబుతున్నారు. వాకిటి శ్రీహరికి అవకాశం ఇవ్వాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సూచించినట్లు సమాచారం. సీతక్కకు హోంమంత్రిగా పదోన్నతి కల్పిస్తారని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.

సీనియర్ కాంగ్రెస్ నేత దొంతి మాధవరెడ్డి ఢిల్లీ వెళ్లారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. చివరి నిమిషం వరకు ఆశావాహులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కాగా, సామాజిక సమీకరణాల తో పాటుగా జిల్లాల వారీ ఎంపిక సమస్యగా మారుతోంది. దీంతో తుది జాబితా పైన పార్టీలో ఉత్కంఠ పెరుగుతోంది.

# శారదా పీఠాధిపతిపై క్రిమినల్ కేసు పెట్టాలి

- శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చి వారం రోజులు
- మూడు వారాలపాటు గడువు కావాలని కోరిన శారదా పీఠం
- బి.వి.రామ్ కు తెలిపిన తహసీల్దార్ ఆనంద్ కుమార్
- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బి.వి.రామ్
- చట్టం నుంచి తప్పించుకునేందుకే స్వరూపానంద ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణ
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



**పెందుర్తి :** శారదా పీఠం అధిపతిగా చెప్పుకుంటున్న స్వరూపానంద సరస్వతి పై క్రిమినల్ కేసు పెట్టాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన పెందుర్తి తహసిల్దార్ ఆనంద్ కుమార్ ను శనివారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. శారదా పీఠంలో కొంత భూమి ఆక్రమణలో ఉన్న కారణంగా సంజాయిషీ ఇవ్వాలని తహసిల్దార్ ఒక వారం క్రితమే నోటీసు జారీ చేశారన్నారు. అయినప్పటికీ పీఠం మేనేజర్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొనగా.. తహసిల్దార్ ఆనంద్ కుమార్ స్పందించారు. తమకు మూడు వారాల గడువు కావాలని శారదా పీఠం నుంచి విజ్ఞప్తి వచ్చిందన్నారు. అనంతరం బి.వి.రామ్ తీవ్రంగా స్పందించారు. చట్టం నుంచి తప్పించుకునేందుకు శారదా పీఠాధిపతి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో నేపథ్యంలో ఏది ఏమైనప్పటికీ అతడి పై క్రిమినల్ కేసు పెట్టాల్సిందేనని పట్టుపట్టారు. గతంలో వైసిపి అరాచక పరిపాలనలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే అప్పటికప్పుడే కూల్చివేతలు కొనసాగేవని ప్రస్తావించారు. అయితే రాష్ట్రంలో కొనసాగుతున్నది కూటమి ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం కాబట్టి వారం ముందుగానే నోటీసులు ఇచ్చింది అన్నారు. శారదా పీఠంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 90లో మొత్తం 72 సెంట్ల స్థలం ఉండగా అందులో 22 సెంట్లు ఆక్రమణకు గురైందని మీరే ప్రకటించారని పెందుర్తి తాసిల్దార్ ఆనంద్ కుమార్ ను ఉద్దేశించి బి.వి.రామ్ పేర్కొన్నారు. మరో వైపు శారదా పీఠంలో విలువైన ఆస్తులు, డాక్యుమెంట్లు తరలిపోకుండా ఉండేందుకు పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ ప్రభుత్వం శారదాపీఠం మధ్య జరిగిన అక్రమ కార్యక్రమాలకు సంబంధించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని బి.వి.రామ్ కూటమి ప్రభుత్వానికి గతంలోనే విజ్ఞప్తి చేశారు.

## ఆదోని ఆణిముత్యం జంగం

# స్వయంప్రభ...వెల్లాల లలితమ్మ



ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో నివాసముంటు కవియిత్రి మరియు రచయిత్రి జంగం స్వయంప్రభ రెండు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు తెచ్చుకున్న కవయిత్రికి చిరు సన్మానం మా చేతులమీదుగా చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని 35వ వార్డు అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అన్నారు.మా అమరావతి నగర్ వార్డు లో పుట్టి పెరిగిన శ్రీమతి స్వయంప్రభ గారు వందలాది కవితలతో పాటుగా అనేక పుస్తకాలు రచించి అనేక ఉత్తమ కవయిత్రిగా, రచయిత్రిగా అవార్డులు అందుకుంటూ ఆదోని పేరును ఉమ్మడి రాష్ట్రాలలో కవితా లోకానికి పరిచయం చేస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉందని కౌన్సిలర్ లలితమ్మ ఆనందం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన ప్రొద్దుటూరులో జరిగిన కవితా పురస్కారాల్లో వెన్నెల కురవని రాత్రి అనే కవితల సంపుటికి కొనిరెడ్డి ఫౌండేషన్ మరియు చదువుల జాతీయ కళావేదిక వారు సంయుక్తంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమములో ఉత్తమ జాతీయ కవయిత్రిగా శ్రీమతి స్వయంప్రభ గారు ఎంపిక కావడం అవార్డు అందుకోవడం మా వార్డుకే కాకుండా ఆదోని పట్టణానికే గర్వకారణం అని కౌన్సిలర్ లలితమ్మ కొనియాడారు.ఈ సందర్భంగా కవయిత్రి జంగం స్వయంప్రభ ని కౌన్సిలర్ వెల్లాల లలితామధుసూధనశర్మ దంపతులతో పాటుగా పట్టణ మరియు అమరావతి నగర్ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘణంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమములో బిజెపి సౌత్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, బిజెపి మహిళా అధ్యక్షురాలు ఉషారాణి బిజెపి సౌత్ జోన్ కార్యదర్శి పూల రఘు , నబీరసూల్ , అల్లాబకష్,ఈరన్న, చిరంజీవి, మధు, చరణ్,జమ్మన్న, నాగేష్,మారి, లోకేష్, హుస్సేన్, చిన్న,వీరేష్, ఆది, సుమన్,చక్ర మొదలైన వారు పాల్గొన్నారు.

## ఇచ్చోడలో రేషన్

# బియ్యం పట్టివేత

**ఆదిలాబాద్** ఇచ్చోడ మండల కేంద్రంలో 300 క్వింటాళ్ల అనుమానస్పద బియ్యన్ని పోలీసులు పట్టుకున్నారు.

నిజామాబాద్ జిల్లా బోధన్ నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి లారిలో తరలిస్తుండగా ఇచ్చోడ వద్ద సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్నందున పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యం రేషన్ బియ్యమా కాద అనేది తేల్చాల్సి ఉందని పోలీసులు అంటున్నారు.

వారం రోజుల వ్యవధిలో రెండో లారీను పట్టుకున్నారు. గతంలో పట్టుకున్న 300 క్వింటాల్ల బియ్యం అక్రమ రేషన్ బియ్యంగా తేల్చి కేసు నమోదు చేసారు. పట్టుకున్న వారం లోపే మరోసారి బియ్యం రవాణాకు యత్నించడం పై రేషన్ బియ్యం మాఫియా పై అనుమానాలు వున్నాయి...

# జడప్రాయమైన జగత్తులో
# కొత్త ఆరంభానికి నాంది "ఉగాది"



ప్రభవ నామ సంవత్సరం నుండి అక్షయ నామ సంవత్సరం వరకు గల అరవై సంవత్సరాలలో 39 వ విశ్వావసు నామ సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. చైత్రమాస ఆగమనంతో ప్రకృతి పులకించి సర్వత్ర కొత్తదనం సంతరించుకుంటు నవ చైతన్యానికి నాందిగా మారనుంది. అనంతమైన సృష్టిలో సంవత్సరం ఒక ప్రమాణం. మానవ జీవనానికి, కాల స్వరూపుడైన ఆ పరమాత్మునికి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని, ఆధ్యాత్మిక చింతన పెంచుకోవాలి. తదనుగుణంగా జీవితాన్ని సుఖ సంతోషాలతో తీర్చిదిద్దుకోవాలి.

తెలుగువారి తొలి పండుగ ఉగాది. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది ఒక కొత్త ఆరంభానికి నాంధి. జీవితంలో వచ్చే కష్ట సుఖాలను సమానంగా స్వీకరిస్తు, ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగడానికి ఈ ఉగాది పండగ మనకు స్ఫూర్తినిస్తుంది. ఉగాది పండగ రోజు పంచాంగ శ్రవణం ద్వారా రాబోయే ఏడాదిలో మనకు ఎదురయ్యే పరిస్థితులను తెలుసుకోవాలనే ఆసక్తి ప్రతి ఒక్కరిలో ఉంటుంది. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం ఉగాది నుండి గ్రహాల సంచారం ఆధారంగా కొన్ని రాశుల వారికి అనుకూల మరికొందరికి ప్రతికూల ఫలితాలు ఉంటాయని పండితులు చెబుతున్నారు.

కాలమానాన్ని గుణించడానికి ఇది తొలిరోజు. శిశిర రుతువులో ఆకులు రాలి ప్రకృతి చలితో గడ్డకట్టుకు పోయి మోడువారి సంకోచం చెంది ఉంటుంది. శిశిరం తరువాత వచ్చే వసంత గమనంతో ప్రకృతి ఒక్కసారిగా పులకించి క్రొత్తదనాన్ని సంతరించుకుంటుంది. చెట్లు చిగుర్చి నూతన సృష్టి అంకురిస్తుంది. సర్వత్రా ఒక చైతన్యం అంతరంగాలను కదలిస్తుంది. కోకిలలు ఈ నూతన సంవత్సరానికి చక్కని కిలకిల రావాలతో స్వాగతం పలుకుతాయి. ఇదే సృష్టి క్రమం.

### ఉగాధి పండగ ప్రాశస్తం

ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం. సృష్టిలో జన్మ ఆయుష్షులకు మొదటి రోజు కావున ఉగాది అయింది. దీనిని మరోక విధంగా చెప్పాలంటే, 'యుగం' అంటే రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణం అనబడే ద్వయ సంయుతం 'యుగం' కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది.

### పురాణ గాథలు

ఇతిహాసాల ప్రకారం వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారధారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిదని పురాణాల వల్ల గోచరిస్తుంది. చైత్రశుక్ల పాడ్యమినాడు సువిశాల విశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు. కవున సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది పండగ జరుపబడుతుందని సమాచారం. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్ల పాడ్యమినాడే పట్టాభిషిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధుని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినమే 'ఉగాది'

### ఉగాధి పచ్చడి

ఉగాది అంటేనే గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మిళితంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి తయారు చేయడంలో ఉపయోగించే ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక.

- బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీక
- ఉప్పు- జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం
- వేప పువ్వు- చేదు- బాధ కలిగించే అనుభవాలు
- చింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు
- మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లు
- కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు

జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలను సమానంగా స్వీకరించాలనేందుకు ప్రతీకగా షడ్రుచులతో చేసిన ఉగాధి పచ్చడిని సేవిస్తారు. ఎలాంటి అనుభవం ఎదురైనా స్థిరచిత్తంతో ఎదుర్కోవాలనే గొప్ప సందేశం ఇందులో ఇమిడి ఉంది. ఉగాధి పచ్చడి సేవనంతో వజ్ర సమానమైన దేహం, దీర్ఘాయుష్షు లభిస్తుందని విశ్వాసం.

### పంచాగం శ్రవణం

తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ గమనాలను గుణించేదే పంచాంగం. వీటిలో

- తిథిని మనుబ్రహ్మ
- వారాన్ని మయబ్రహ్మ,
- నక్షత్రాన్ని త్వష్ణబ్రహ్మ,
- యోగాన్ని శిల్పిబ్రహ్మ
- కరణాన్ని విశ్వజ్ఞబ్రహ్మలు సృష్టించారు. వీరినే పంచ బ్రహ్మలు లేదా సనాతన బ్రహ్మలని పిలుస్తారు. ఇక

మనం ఏ కార్యం తలపెట్టినను సత్ఫలితాలను ఆశిస్తాము. అందుకే పంచాంగం ప్రాధాన్యత సంతరించుకుంది. తిథుల శ్రవణం ఫలితంగా సంపదలు, వార శ్రవణం ఫలితంగ దీర్ఘాయుష్షు, నక్షత్రం గురించి తెలుసుకోవడం వల్ల పాపహరణం, యోగ శ్రవణంతో రోగ నివారణ, కరణం శ్రవణం ఫలితంగా కార్యసిద్ధి ప్రాప్తిస్తాయి. కావున ఉగాధి పండగ రోజు పంచాంగ శ్రవణం చేయడం సంప్రదాయంగా మారింది. ఆధ్యాత్మిక కోణం, బందుమిత్రులతో కలిసి జీవితాన్ని నిత్య నూతనంగా మలచుకోవడమే పర్వదినాల అంతరార్థం. ఉగాధి, కాల సంబంధమైన పండగ. కావున ఆధిత్యుణ్ణి, విశ్వసృజనకు ఆరంభ దినం కాబట్టి సృష్టికర్త బ్రహ్మను ఆరాదిస్తు ఇష్ట దేవతలను పూజించాలి.



విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలతో రవికుమార్ సంతోజ బడంగ్ పేట్. రంగారెడ్డి

## శ్రీరామచంద్రమూర్తి శోభాయాత్ర ను విజయవంతం చేయండి: యశ్వంత్



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 ఆదివారం రోజున సాయంత్రం మూడు గంటలకు అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ నుంచి హనుమాన్ టెక్డి వరకు వరకు శ్రీరామచంద్రమూర్తి శోభాయాత్ర లో అధిక సంఖ్యలో హిందూ బంధువులు అందరూ పాల్గొని ఈ శోభాయాత్ర ను విజయవంతం చేయవలసిందిగా అంబర్ పేట కంటెస్టెడ్ బిజెపి పార్టీ అభ్యర్థి యశ్వంత్ అన్నారు. అంబర్ పేట డివిజన్ అన్నపూర్ణ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని యువజన సంఘాల నాయకులతో, కాలనీ ప్రతి నిధులతో శోభాయాత్ర కార్యక్రమం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం చారి, మైలారం రాజు, హరీష్, శ్రీకాంత్, నరసింహ, శశిధర్, యువజన సంఘాల నాయకులు కాలనీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లాలో పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగం అభివృద్ధికి చర్యలు

**- పశుసంవర్ధక శాఖ అధికారులు వారి విధులను మరింత బాధ్యతా యుతంగా నిర్వర్తించండి.**

**- క్షేత్రస్థాయిలో రైతులకు పాడి పోషణకు అవసరమైన బ్యాంకు రుణాల మంజూరుకు చర్యలు చేపట్టండి.**

**- పశు సంవర్ధక శాఖ అధికారులు క్షేత్రస్థాయి లోపర్యటించడం ద్వారా పాడి రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేద్దాం. జిల్లా కలెక్టర్.**

చిత్తూరు (ప్రశ్న న్యూస్ ) జిల్లా పాల ఉత్పత్తిలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో కలదని, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు బాధ్యతాయుతంగా వారి విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశం మందిరం నందు పశుసంవర్ధక శాఖ అధికారులతో మరియు ఎన్ ఇ సి సి నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతాంగం వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమపై ఎక్కువ మంది రైతులు ఆధారపడి ఉన్నారని, అలాంటి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడంలో భాగంగా పశువుల పెంపకం ను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకు క్షేత్రస్థాయి లో పశుసంవర్ధక శాఖ ద్వారా విధులను నిర్వర్తించే అసిస్టెంట్ డైరెక్టర్లు, వెటర్నరీ డాక్టర్ల వారి విధులతో పాటు పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలన్నారు. పాడి రైతులకు అవసరమైన రుణాల మంజూరుకు బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకర్లతో రుణాల మంజూరు విషయం లో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకుని రావాలని అలాంటి సమస్యల పరిష్కారానికి బ్యాంకర్ల సమన్వయ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో ఖరీఫ్, రబీ సీజన్ లో ఎదురయ్యే సమస్యలను



ఎదుర్కొనే రైతులకు ఇది ప్రత్యామ్నాయంగా ఉంటుందన్నారు. పౌల్ట్రీ రంగాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు తద్వారా ఉపాధి అవకాశాలు పెంపునకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగం అభివృద్ధి కి అవసరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ జెడి ఆరీఫ్, ఎన్ ఇ సి సి చిత్తూరు చైర్మన్ రమేష్ బాబు, బాలాజీ హేచరీస్ డైరెక్టర్ పునీత్, రామకృష్ణ, రాజమోహన్, సూర్యనారాయణ పశుసంవర్ధక శాఖ ఏడీలు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్**



చిత్తూరు (ప్రశ్న న్యూస్)జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా చిత్తూరు కలెక్టరేట్ లో ఉన్న ఈవిఎం గోడౌన్ ను శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ లో భద్రపరచిన ఈవిఎం యంత్రాలు, బి.యు లు, సియు లు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులైన బి జె పి- అట్లూరి శ్రీనివాసులు,టి డి పి - వి. సురేంద్ర కుమార్, జనసేన- దేవినేని యశ్వంత్, వైయస్సార్సీపి- ఎన్. ఉదయ్ కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ - పరదేశి, సి పి ఏం - గంగరాజు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వాసుదేవన్ మరియు కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది మనోజ్ కుమార్,ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## తలసరి ఆదాయం, జీడీడీపీలో జిల్లాను ముందంజలో నిలపాలి

**- ఇతర జిల్లాలతో ఆరోగ్యకర పోటీతో సమష్టి భాగస్వామ్యంతో కృషిచేయాలి**

**- జిల్లా సమీక్షా కమిటీ డీఆర్‌సీ సమావేశంలో ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి (ప్రశ్న న్యూస్)చారిత్రక ఔన్నత్యానికి చిహ్నమైన కొండపల్లి ఖిల్లాపై సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. గతంలో ఎన్నడూలేని విధంగా కొండపల్లి ఖిల్లాపై జిల్లా అభివృద్ధికి నాంది పతాక ఎగిరింది. పర్యాటక, ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో స్వర్ణాంధ్రఏ2047 దార్శనికతకు అనుగుణంగా వినూత్న ఆలోచనతో శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి కోటలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన ఎన్‌టీఆర్ జిల్లా రెండో జిల్లా సమీక్షా కమిటీ డీఆర్‌సీ సమావేశం జరిగింది. సమావేశంలో తొలుత గత నవంబర్ 30న జరిగిన తొలి డీఆర్‌సీ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన, చర్చించిన 113 అంశాలపై తీసుకున్న చర్యలను సమావేశం ముందుంచారు. కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు, మిరపకు కనీస మద్దతు ధర, తుమ్మలపాలెం ఎత్తిపోతలకు విద్యుత్ సరఫరా, పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మతులు, ముక్త్యాల ఎత్తిపోతల పథకం, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఏపీఐఐసీ భూముల గుర్తింపు, పెనుగంచిప్రోలు ఎత్తిపోతలకు మరమ్మతులు, నందిగామ సీహెచ్‌సీ అప్‌గ్రెడేషన్. ఇలా వ్యవసాయ, అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవా రంగాలకు చెందిన వివిధ అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. వ్యవసాయ, ఉద్యాన రైతులతో పాటు విజయవాడలోని వివిధ కాలనీల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడదపైనా, వీధి కుక్కల సమస్యపైనా సమావేశంలో చర్చించారు.

సమావేశం అనంతరం ఇన్‌ఛార్జ్‌మంత్రి మీడియాతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, పేదల జీవన ప్రమాణాలు పెంచాలనే సంకల్పంతో జిల్లాను అన్ని రంగాల్లోనూ పురోగతి దిశగా పయనించేలా చేసేందుకు వినూత్న ఆలోచనతో కొండపల్లి ఖిల్లాపై జిల్లా సమీక్షా కమిటీ డీఆర్‌సీ సమావేశాన్ని నిర్వహించడం అభినందనీయం.ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో జిల్లాను తలసరి ఆదాయంలోనూ, స్థూల జిల్లా దేశీయోత్పత్తి జీడీడీపీలో ముందుండేలా సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ. 3,53,150గా ఉందని.. 2025-26లో తలసరి ఆదాయ లక్ష్యాన్ని రూ. 4,17,412గా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. తలసరి ఆదాయంలో ఎన్‌టీఆర్ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని ఈ విషయంలో ఆరోగ్యకర పోటీతత్వంతో జిల్లాను తొలిస్థానానికి తీసుకొచ్చేందుకు, అదేవిధంగా జీడీడీపీ, జడీవీఏ లక్ష్యాలను కూడా చేరుకునేందుకు ప్రతి శాఖకు చెందిన అధికారులు వినూత్న ఆలోచనలతో ముందుకురావాలన్నారు. ప్రతిశాఖలోనూ విలువ జోడింపునకు కృషిచేసినప్పుడే 15 శాతం సుస్థిర వార్షిక వృద్ధిని మించి పురోగతి సాధించేందుకు వీలవుతుందన్నారు. 2025-26లో వ్యవసాయ రంగ వృద్ధిలో పురోగతి లక్ష్యం 15.94 శాతం, పారిశ్రామిక వృద్ధి లక్ష్యం 18.57 శాతం, వాణిజ్యం, హెూటళ్లు, రెస్టారెంట్లు రంగ వృద్ధి లక్ష్యం 22.22 శాతంగా ఉన్నట్లు మంత్రి వివరించారు. రాజకీయ వివక్షకు తావులేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను రాజకీయ వివక్షకు తావులేకుండా చివరిమైలు లబ్ధిదారునికీ చేరువచేసేందుకు అధికారులు కృషిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని ఉగాది రోజున ఆవిష్కరించనుందని ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో జిల్లాను తద్వారా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా నడిపించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములుకావాలని ఈ గొప్ప ప్రయాణంలో అధికారులు ఉదాసీనతకు తావులేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. జిల్లాలో అద్భుత పర్యాటక కేంద్రాలున్నాయని వీటికి ప్రాచుర్యం కల్పించేందుకు, పెద్ద ఎత్తున పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్యాకేజీలతో టెంపుల్ టూరిజం సర్క్యూట్‌తో పాటు సమ్మిళిత టూరిజం ప్యాకేజీలకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఉదాహరణకు ఉత్తరాంధ్ర నుంచి తిరుమల వెళ్లే భక్తుల్లో చాలామంది తిరిగి వచ్చేటప్పుడు తప్పనిసరిగా విజయవాడ అమ్మవారిని దర్శించుకుంటారని, ఈ నేపథ్యంలో భక్తులకు ఆధ్మాత్మిక, పర్యాటక మధురానుభూతిని మిగిల్చేలా ప్యాకేజీలు ఉపయోగపడతాయన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి వల్ల పెద్దఎత్తున ఉపాధిసృష్టితో పాటు సంపద సృష్టికి వీలవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ



పార్కుల అభివృద్ధికి, యువతలో నైపుణ్యాభివృద్ధికీ చొరవచూపుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు హెూటళ్లు, ట్రావెల్ అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి మూడు రోజుల టెంపుల్ టూరిజం, నాలుగు రోజుల టూరిజం ప్యాకేజీలకు రూపకల్పన చేయడం జరిగిందని ఇవి మరో వారం పదిరోజుల్లో అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా ఆర్థిక వ్యవస్థలో సేవా రంగం వాటా 2024-25లో 67.19 శాతంగా ఉందని 2025-26లో ఈ లక్ష్యం 67.29 శాతమని. ఈ గణాంకాలను చూస్తే జిల్లా సేవరంగం అభివృద్ధికి చాలా అవకాశాలున్నాయన్నారు. సేవారంగంలో ఆతిథ్యం, పర్యాటకం భాగస్వామ్యం చాలా ఎక్కువని, అందుకే ఈ రంగం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఓ చిన్న ఆలోచన పెద్ద మార్పునకు దారితీస్తుందని.. కొండపల్లి ఖిల్లాను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం సీఎస్ఆర్ నిధులతో పనులు జరుగుతున్నాయని.. త్వరలోనే లేజర్ షో అందుబాటులోకి వస్తుందన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతి నియోజకవర్గంలో పదివేల కనెక్షన్లు లక్ష్యంగా ఉన్నట్లు వివరించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రతి నియోజకవర్గంలో 50 నుంచి 100 ఎకరాల భూమిని గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి ఎంఎస్ఎంఈ పార్కులు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని స్పష్టం చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధికి బ్రాండింగ్ కల్పించేందుకు వివిధ వర్గాల మేధావుల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## మేడ్చల్ లో మిషన్ భగీరథనీళ్లు సమస్య



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గత నెల రోజుల నుండి సమయానికి మిషన్ భగీరథ నీళ్లు వదలకపోవడం, మధ్యలో మధ్యలో రోజుల తరబడి గ్యాప్ వ్యవధి నెలకొనడం వల్ల మేడ్చల్ నగరంలో ప్రజలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ఈరోజు ఉదయం పాతూరి సుధాకర్ రెడ్డి రాష్ట్ర బిజెపి నాయకులు, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు శైలజా హరినాథ్, కానుగంటి వంశీ వంజరి కమిషనర్ ను కలిసి నిలదీయడం జరిగింది. వెంటనే మేడ్చల్ నగరానికి నీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికగా పనిచేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యపై కమిషనర్ వివరణ ఇస్తూ కీసర బ్రహ్మోత్సవాలు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల కారణంగా మేడ్చల్ ప్రాంతానికి విడుదల చేయాల్సిన నీరును అక్కడికి మళ్ళించడం ద్వారా ఈ సమస్య ఏర్పడింది. భగీరథ నీటి సప్లయ్ అధికారులను మేం కూడా సంప్రదిస్తున్నాం రెండు మూడు రోజుల్లో నేటి సమస్య ఉండకుండా చూస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది.

భారతీయ జనతా పార్టీ తరఫున మేము మిషన్ భగీరథ నీళ్ల రాకముందు మేడ్చల్ నగరానికి బర్మాజిగూడ నుండి నీటిని సప్లయ్ చేస్తున్న నీటి పైప్ లైన్ వ్యవస్థను పునరుద్ధావించాలని ఈ సందర్భంగా కమిషనర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సూచనపై కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి ప్రత్యేక నిధులతో ఈ వ్యవస్థను పునరుద్ధరించి మేడ్చల్ నగరానికి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కరించే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## జై బాపు జై భీంలో
# కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, సరికొత్త ఆలోచనతో పార్టీ శ్రేణులకు జోష్ నింపుతుంది. ఏఐసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు-జై భీం-జై సంవిధాన్ అభియాన్ లో భాగంగా నిన్న శనివారం ఉదయం 11:25 నిమిషాలకు కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరిలో ఉన్న జయలక్ష్మి గార్డెన్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ కార్యక్రమం కోఆర్టినేటర్,రాష్ట్ర వైశ్య కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ నిబద్ధతతో పనిచేయాలని ఈ కార్యక్రమాన్ని జోష్తో , ఉత్సాహంగా నియోజకవర్గంలో విజయవంతం చేయాలని ఆయన క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు.బిజెపి ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని భారతీయ జనతా పార్టీ కుట్రలను ఎండ గట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.కమలం స్వార్థపూరిత రాజకీయాలు చేస్తుందని,మతం కులం పేరు మీద దేశాన్ని విడదీసే రాజకీయాల పురివిప్పింది,ఆ ఉచ్చులో ఆమాయక ప్రజలు బలికాకుండా చూసే బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు.వారి మాయలో పడకుండా దేశాన్ని కాపాడుకోవాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు ఎమ్మెల్యే శ్రీ గణేష్. కాంగ్రెస్ పార్టీ విధానం మానవత్వం అని, కులాలు మతాలు అన్నింటికన్నా మానవత్వం గొప్పదని, ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.కాషాయం మాత్రం విద్వేషాలన రెచ్చగొట్టే వ్యాఖ్యలు





చేస్తూ రాజకీయం పబ్బం గడుపుతున్నారు ఇలాంటి పార్టీలు విధి,విధానాలను అవలంబిస్తుందని,నినాదాలు కడుపునింపవని ప్రజల ఈ విషయం గమనిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. అన్ని వార్డుల ప్రోగ్రామ్ ఇంఛార్జ్ లు,కో ఆర్డినేటర్లతో పాటు జై బాపు-జై భీం-జై సంవిధాన్ అభియాన్ని నియోజకవర్గ కోఆర్డినేటర్, వైశ్య కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాతతో కలిసి కార్యకర్తలకు భవిష్యత్తు పై దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వితీయ,తృతీయ శ్రేణి నాయకులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

### మీడియా మిత్రుల క్రికెట్ టోర్నమెంట్:

కంటోన్మెంట్ మీడియా ప్రతినిధులు,కారా?నా పోలీస్ స్టేషన్ సిబ్బంది మధ్య నిన్న శనివారం ఉదయం కంటోన్మెంట్ ఏవోసీ తాపర్స్ మైదానంలో జరుగిన "20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్"కు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా



హజరై రెండు జంట్లను అభినందించారు. అలాగే క్రీడాకారులను ఉత్సాహపరిచారు. నిత్యం ఒత్తిడితో కూడుకున్న జీవితంలో క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి కూడా తోడ్పడుతాయిని "మీడియా పోలీసు వ్యవస్థ"సమాజంలో అత్యంత కీలక భూమిక పోషిస్తారు.అదిగాక అత్యంత ఒత్తిడితో కూడుకున్న వృత్తిలో, ప్రతిరోజు ఎంతో తలమునకలై విధులు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం నగరంలో "దంచుతున్న ఎండలో ప్రతి క్రీడాకారుడు సిక్సర్లతో మైదానంలో అభిమానుల చప్పట్లు మారుమ్రోగే విధంగా వారి ప్రతిభను కనబరిచాలని కోరారు.ఇలాంటి క్రీడ కార్యక్రమాల వలన ఉల్లాసంగా గడపడానికి కొంత సమయం వెచ్చించడం శుభపరిణామం అంటూ కితాబు ఇచ్చారు ఎమ్మెల్యే శ్రీ గణేష్.ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలని మీడియా వర్సెస్ పోలీస్ జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో
# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఎన్నో సంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో, తమ పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యే విద్యాభివృద్ధికి సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. విద్యార్థులకు ఆట పోటీల నిర్వహణ, విజ్ఞాన విహారయాత్రలకు విద్యార్థులను తీసుకెళ్లి వాళ్లకు కావాల్సిన పరిజ్ఞానాన్ని అందించడం వంటి కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు, పథకాలు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ సంధ్యారాణి, ప్రీ ప్రైమరి ఇంచార్జ్ మౌనిక, అకాడమిక్ డీన్ బాలరాజ్, ఐకాన్ సి ఇంచార్జ్ సందీప్, పావని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మేడ్చల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

### జంగా శ్రీకాంత్ యాదవ్, జూనియర్ అడ్వకేట్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా విజయం

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నిర్వహించిన తాజాగా జరిగిన ఎన్నికల్లో, మాజీ కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్ కుమారుడు జంగా శ్రీకాంత్ యాదవ్, జూనియర్ అడ్వకేట్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పటిష్ట పోటీలో విజయం సాధించారు. ఈ ఎన్నికలు ఆయనకు మొదటి ఎన్నిక అయినప్పటికీ, ఆయన అద్భుత పోటీని ఎదుర్కొని మేడ్చల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ సభ్యుల నుంచి విశ్వసనీయతను సంపాదించుకుని విజయం సాధించారు. ఈ ఎన్నికలు అత్యంత పోటీపూర్వకంగా జరిగినప్పటికీ, శ్రీకాంత్ యాదవ్ తమ అభిప్రాయాలను మరియు న్యాయవ్యవస్థకు అయిన నిబద్ధతను సభ్యులకు అందించి గెలిచారు. ఆయన విజయం, న్యాయవవస్థకు, తన సహెూద్యోగులకు సంబంధించిన కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. ఆయన ఈ విజయాన్ని



సాధించిన సందర్భంలో, తన మద్దతుదారులకు, సహెూద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సేవలందిస్తూ, మేడ్చల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని వాగ్దానం చేశారు. ఈ విజయం



ఆయన న్యాయవాదీ వృత్తిలో కీలకమైన అడుగు, మరియు తన సహెూద్యోగులు, సభ్యులు ఆయనను పెద్ద మార్గదర్శిగా అభిప్రాయపడతారని ఆశిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి షాక్

### టిఆర్ఎస్కెవి అధ్యక్షుడు గొంగిడి మహేందర్న ఘన విజయం



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోసివ్స్ కంపెనీ గుర్తింపు ఎన్నికల్లో టిఆర్ఎస్కెవి ఘన విజయం సాధించింది.పెద్ద కందుకూరు లో కాంగ్రెస్ పార్టీకి



ఎదురుదెబ్బ తగిలింది. యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోసివ్స్ కంపెనీ గుర్తింపు ఎన్నికల్లో బి.ఎం.ఎస్ మద్దతుతో టిఆర్ఎస్కెవి అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి ఘన విజయం సాధించారు.కార్మికుల సంక్షేమ సారథి గొంగిడి మహేందర్ రెడ్డి ముందు ఫలించని అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వ్యూహం.

## గల్ఫ్ కార్మికుల సాంఘిక భద్రత, సంక్షేమం గురించి
# "గల్ఫ్ భరోసా" డాక్యుమెంటరీని విడుదల చేసిన సీఎం రేవంత్

**-డాక్యుమెంటరీ నిర్మాత, గల్ఫ్ వలస వ్యవహారాల నిపుణుడు మంద భీంరెడ్డి**

**-గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు**

జగిత్యాల బ్యూరో(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గల్ఫ్ కార్మికుల సాంఘిక భద్రత, సంక్షేమం, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు గురించి ప్రవాసీ మిత్ర ప్రొడక్షన్స్ అనే సంస్థ నిర్మించిన 'రేవంత్ సర్కార్ - గల్ఫ్ భరోసా' అనే మినీ డాక్యుమెంటరీని శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విడుదల చేశారు. చిత్ర బృందం ఇటీవల ఉత్తర తెలంగాణ లోని పలు గ్రామాలలో పర్యటించి గల్ఫ్ మృతుల కుటుంబాలను, కొందరు ప్రవాసీ కార్మికులు, నాయకుల



అభిప్రాయాలను చిత్రీకరించారు. రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయం పొందిన గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యుల అభిప్రాయాలను ఈ డాక్యుమెంటరీలో పొందుపర్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్యుమెంటరీ నిర్మాత, గల్ఫ్ వలస వ్యవహారాల నిపుణుడు మంద భీంరెడ్డి, డాక్యుమెంటరీకి



దర్శకత్వం వహించిన ప్రముఖ చలనచిత్ర దర్శకులు పి. సునీల్ కుమార్ రెడ్డి, నిర్మాణ సహకారం అందించిన రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి, గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు, కెమెరామెన్ పి.ఎల్.కె. రెడ్డి, ఎడిటర్ వి. కళ్యాణ్ కుమార్, సౌదీ ఎన్నారై మహ్మద్ జబ్బార్ లు పాల్గొన్నారు.

## జగిత్యాల అర్ టి సి నూతన డిపో మేనేజర్ గా కల్పన

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే డా సంజయ్ ను కలిసిన డిపో మేనేజర్**



జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా నూతన అర్ టి సి డిపో మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కల్పన శనివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ ను జగిత్యాలలోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. తదనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం అందజేశారు.



## జి ఆర్ ఎస్ అర్జీలపై క్షేత్ర స్థాయి ఆడిట్ ను నిర్వహించండి బీకలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు (ప్రశ్న న్యూస్ ) జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు కలెక్టరేట్ లో పరిపాలన విభాగం లో పనిచేస్తున్న రెవిన్యూ కు సంబంధించి వివిధ విభాగాలలో పనిచేస్తున్న తహసిల్దార్ లు,డిటి లు సంబంధిత అధికారులు తో సమావేశం ను జిల్లా కలెక్టర్, డి ఆర్ ఓ కె.మోహన్ కుమార్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో జరిగిన రెవిన్యూ సదస్సులలో మరియు పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీలను నాణ్యత తో పరిష్కరించడం ప్రధానమని తెలిపారు.అర్జీ దారుల సమస్యల పరిష్కారము లో భాగంగా క్షేత్ర స్థాయి లో పరిష్కారం లో భాగంగా ఇచ్చిన ఎండార్స్ మెంట్,పరిష్కారం చూపిన విధానం సంబంధిత అంశాలనుపరిశీలించాలన్నారు మండలాల వారీగా కేటాయించిన అధికారులకు15 రోజులు పాటు వారి పరిధి లో రెవెన్యూ సదస్సులు, పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీలు పరిష్కారం నకు తీసుకున్న చర్యలపై ఆడిట్ ని పకడ్బందీ గా నిర్వహించాలని నివేదికను సమగ్రంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ కులశేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు

# దోవతులు,చీరెలు పంపిణీ

- ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు
- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలను పురస్కరించుకొని దాతల సహకారంతో 1436 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద నిరుపేద మహిళలకు చీరలు, పురుషులకు దోవతులు, కండువాలు పంపిణీ చేసి, అనంతరం పేదలకు అన్నార్థులకు అన్నదాన కార్యక్రమంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ వెల్లడించారు.శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు,నాగుల చంద్రశేఖర్,నక్క వేణు, పసుల శ్రీనివాస్,సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, మీడియా యాజమాన్యాలు కృషి చేయాలి

- ఈ ఉగాది పండుగ జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నింపాలి
- జర్నలిస్టుల కు "ఉగాది పండుగ" శుభాకాంక్షలు
- టీయుడబ్ల్యుజె రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు : దండి సంతోష్ కుమార్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) "ఉగాది పండుగ" భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైంది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకునే ఈ పండుగ తెలుగు,కన్నడ,మరాఠి ప్రజలకు కొత్త సంవత్సరాన్ని సూచిస్తుంది. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని జర్నలిస్టులందరికీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, మీడియా యాజమాన్యాలు సంయుక్తంగా కృషి చేయాలి. జర్నలిస్టులు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఈ ఉగాది జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ%%% ఉగాది శుభాకాంక్షలు..! తెలియజేస్తూ టీయుడబ్ల్యుజె రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు దండి సంతోష్ కుమార్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాజ సేవకు తగిన గుర్తింపు

టీబిఆర్ ఐకాన్ అవార్డ్ అందుకున్న కరణం కార్తీక్ రావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరిలో జరిగిన కార్యక్రమంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు టీబిఆర్ ఐకాన్ అవార్డ్ ను కరణం కార్తీక్ రావు కు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్రవరం (సీనియర్ పోలీసు ఆఫీసర్ ఇన్ కమాండెంట్) కరణం కార్తీక్ రావు ను సన్మానించి శాలువా, మెమోంటో లతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్తీక్ రావు మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాలు చేసేందుకు ఈ అవార్డ్ మరింత బాధ్యత ను పెంచిందని అన్నారు. టీబీఆర్ సంస్థ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ హెడ్ అశోక్ కుమార్, ఛైర్మెన్ చింతపట్ల వెంకటచారి, హాస్య నటుడు పృథ్వీ, జబర్దస్త్ రాకింగ్ రాకేష్, కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## నియో గీతాంజలి స్కూల్లో

# ఘనంగా ఉగాది సంబరాలు



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం లో విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చట్టానికి లోబడి అధికారులంతా

# జవాబు దారి తనంతో పని చేయాలి.

- మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థలం ఎంపిక.
- ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా.
- తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు.



మంథని ( ప్రశ్న న్యూస్) చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని శ్రీధర్ బాబు అన్నారు.కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు.ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ఉద్యమ సమయంలో కూడా కమాన్ పూర్ మండలానికి జూనియర్ కళాశాల, జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ, 130/32 సబ్ స్టేషన్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేడు కమాన్ పూర్ మండలం తో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహసిల్దార్ కార్యాల భవనాలను నిర్మిస్తున్నామని , మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. అనంతరం రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు, 67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, 30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, 35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, 80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ లు కే చక్రవర్తి ఈ ఈ పి పి ర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్యను పురస్కరించుకొని మహా అన్నదానం

- శ్రీ రాజరాజేశ్వరక్షేత్ర ఆర్యవైశ్య వాసవీ అన్నపూర్ణ నిత్యాన్నసత్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో...
- ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు
- తాటికొండ వాణి-పవన్ కుమార్





వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని "శ్రీ రాజరాజేశ్వరక్షేత్ర ఆర్యవైశ్య వాసవీ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్" వ్యవస్థాపక అధ్యక్షులు వాణి-పవన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అమావాస్య ను పురస్కరించుకొని రాజన్న ఆలయం ముందు దాతల సహకారంతో 400 మందికి పైగా అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మణోత్తములకు పితృదేవతల జ్ఞాపకార్థం సత్రంలో మహేశ్వరునికి సాహిత్యం,బియ్యం,పప్పు, ఉప్పు, కూరగాయలు తదితర నిత్యావసర సరుకులు సమర్పించారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు తాటికొండ వాణి-పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఏటా అమావాస్య రోజున దాతల సహకారంతో మహా అన్నదానం,బ్రహ్మణోత్తములకు సాహిత్యం అందజేయడం జరుగుతోందని, శనివారం నిర్వహించిన కార్యక్రమాలకు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని,వారి కుటుంబ సభ్యులకు శ్రీ రాజరాజేశ్వరస్వామి,కన్యకా పరమేశ్వరి, కాశీ అన్నపూర్ణ దేవి దివ్యాశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వాణి- పవన్ కుమార్,ఆర్యవైశ్య సంఘం నాయకులు నగుబోతు రఘురాం,గజవాడ నాగరాజు,గుండా అశోక్, నరాల శ్రీనివాస్,మద్ది సత్యనారాయణ,మంగళ కిరణ్,మంగళ శ్రీధర్,కట్కూరి సంతోష్,గోగికారి రాజు, తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలోని విద్యార్థులకు

# వేదిక్ గణితాన్ని అందిస్తున్న రాజరాజేశ్వరి










విజయవాడ (ప్రశ్న న్యూస్) శ్రీసాయి రాజేశ్వరి ఎడ్యుకేషనల్ అకాడమీ గౌరవప్రదంగా అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌ను నిర్వహించింది. సంస్థ స్థాపకురాలు, అంతర్జాతీయ వెదిక్ గణిత శిక్షకురాలు డా. టి. రాజా రాజేశ్వరి మార్గదర్శకత్వంలో అమెరికా విద్యార్థులకు శిక్షణ అందించారు. వారు వారు మంచి ప్రతిభను కనబరిచి ఉత్తీర్ణత పొంది పతకాలు ధృవపత్రాలను గెలుచుకున్నారు. అమెరికా లో విద్యనే పొందుతున్న విద్యార్థులు సుహృద్, పరినవ్, ఐషా, శ్రీమాన్ వీరి తల్లిదండ్రులైన శ్రావంతి, శివకుమార్, ఐశ్వర్య, రవిశంకర్, ఆశిష్, స్వాతి, మాధవి, బాలకృష్ణ తమ పిల్లలను ఎంతో ఉత్సాహపరిచారు. అందరికీ హృదయపూర్వక అభినందనలతో పాటు మీ పిల్లల భవిష్యత్తు ప్రకాశమానంగా ఉండాలని కోరుకుంటున్నట్లు రాజేశ్వరి తెలిపారు.

# ఆస్తి పన్ను చెల్లింపునకు వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీం

- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఆస్తి పన్నుల బకాయిదారులకు ఊరట,ఆస్తి పన్నుపై వడ్డీలో 90% రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ నిర్ణయం ఈ నెలాఖరు 31వరకు పెండింగ్ ఉన్న వడ్డీ బకాయిల్లో 90 శాతం రాయితీ ఇస్తూ జీవో జారీ చేయడం సంతోషకరం మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మేడ్చల్ మున్సిపాలిటీ, పట్టణ,తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీ,మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపునకు వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీం అందుబాటులోకి తీసుకువచ్చిందని,మున్సిపల్ ఆస్తి పన్నుల బకాయి దారుల నుండి పేరుకు పోయిన ఆస్తి పన్నుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను ( ప్రాపర్టీటాక్స్) పై వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓ టీ ఎస్) పొడిగింపు 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రం లోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓ టీ ఎస్) క్రింద ఆస్తి పన్ను వడ్డీ బకాయిలలో 90% రాయితీ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నేపథ్యంలో బకాయిల చెల్లింపునకు మున్సిపల్ శాఖ వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీం అందుబాటులోకి తెచ్చింది. ఉన్న ఆస్తి పన్నును ఈ నెల 31వ తేదీ లోపు చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుంది. కేవలం 10శాతం వడ్డీతో బకాయి మొత్తాన్ని చెల్లించే అవకాశాన్ని కల్పించింది ఇప్పటికే పన్ను చెల్లించిన వారికి వచ్చే సంవత్సరం పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. కావున తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఈ నెల 31వ తేదీ లోపు ఈ యొక్క సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసిన



మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.

# బంగారు బాల్యం భేష్

**- జిల్లాలో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు ప్రదానం**

**- నిర్వాహకుల చేతుల మీదగా అందుకున్న జిల్లా కలెక్టర్ .తమీమ్ అన్సారియా**

**ఒంగోలు (ప్రశ్న న్యూస్)** గ్రామాల్లోనూ మండలాల్లోనూ డివిజన్లలోనూ జిల్లా కేంద్రంలోనూ మొత్తంగా జిల్లావ్యాప్తంగా గత 7 నెలలుగా వినిపిస్తున్న పేరు బంగారు బాల్యం జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం డిసెంబరులో సి.ఎం. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులోనూ ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి సైతం మెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా స్కోచ్ అవార్డును సైతం కైవసం చేసుకుంది . ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కోచ్
నిర్వాహకుల చేతుల మీదగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఈ అవార్డును అందుకున్నారు.తద్వారా యావత్ దేశాన్నీ బంగారు బాల్యం ఆకర్షించింది .ప్రతి ఒక్కరికీ చర్చనీయ అంశంగా మారింది.

కలెక్టర్ మానస పుత్రిక

జిల్లా కలెక్టరుగా ఏ.తమీమ్ అన్సారియా గత ఏడాది జూన్ 27 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలై నెలలో ఆమె విస్తృతముగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ క్రమంలో జిల్లాలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. ఇలాంటి బాలికలలో పోషకాహార లోపాన్నీ గుర్తించారు. అదే నెల 27వ తేదీన ఒంగోలులోని బాల సదన్ , శిశుగృహాను కూడా కలెక్టర్ సందర్శించారు. ముద్దులొలికే పాలబుగ్గల చిన్నారులు తల్లిప్రేమకు నోచుకోలేక, తండ్రి ఆదరణ లభించక అనాథలుగా ఉండడాన్ని చూసి చలించిపోయారు. ఒక స్త్రీగా, ఇద్దరు బిడ్డల తల్లిగా ఉన్న ఆమె హృదయం ద్రవించింది. పసిబిడ్డలను ప్రేమతో ఎత్తుకొని హత్తుకున్నారు. జిల్లా పరిపాలనా అధికారిగా ఉన్న ఆమెకు తన ప్రథమ కర్తవ్యం ఏమిటో బోధపడింది బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లాను ఈ రుగ్మతతోపాటు పోషకాహార లోపం నుంచీ, బాల కార్మిక సమస్యల నుంచీ విడిపించి, ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం చేయాలని తలపెట్టారు. ఆమె మదిలో మెదిలిన ఈ ఆలోచనకు బంగారుబాల్యం అని నామకరణం చేశారు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి వెన్నుతట్టి ప్రోత్సహించారు నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి అంతే వీరిరువురి ప్రత్యక్ష సమక్షంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో ఆగష్టు 29న బంగారుబాల్యం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా






### పథకం యొక్క లక్ష్యాలు.

ఇప్పటికే అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను సమ్మిళితం చేసి, 18 ఏళ్లలోపు పిల్లల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా బంగారు బాల్యం కార్యక్రమానికి కలెక్టర్ రూపకల్పన చేశారు. జిల్లాలోని పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి, సాధికారత దిశగా వారిని నడిపించాల్సిన ఆవశ్యకతపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే బాల్య వివాహాలకు కారణమవుతున్న వివిధ అంశాలను అన్వేషించి, సామాజికంగానూ, బాధిత బాలిక కుటుంబపరంగానూ ఎదురవుతున్న సమస్యలను వలనరబుల్ కండీషన్స్ పరిష్కరించడానికి ప్రతి కేసును సవాలుగా తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం చిన్నారులే కేంద్రంగా చైల్డ్ సెంట్రిక్ ఉండేలా వివిధ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వాటిల్లో పిల్లలు కూడా పాల్గొనేలా చేసేలా చర్యలు చేపట్టారు. వయస్సు వారీగా పిల్లల అవసరాలను గుర్తించి ప్రభుత్వపరంగా వాటిని సమగ్రంగా సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇళ్లల్లో కాకుండా ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షించి నవజాత శిశువులకు అవసరమైన బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు మంజూరు చేయటం, సకాలంలో టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండడం, పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిదిద్దటం, వయస్సును బట్టి అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చేరుతున్నారో లేదో నిరంతరం పర్యవేక్షించటం, వాటిల్లో టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాల పంచాయతీలు, కిషోర బాలికల క్లబ్బులు ఏర్పాటు చేసి వాటిల్లో వారి అవసరాలపై వారే చర్చించేలా ఏర్పాటు చేయటం, బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చేయడమే లక్ష్యంగా బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించారు.

ఈ లక్ష్యాలను సాధించడానికి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేకముగా బంగారు బాల్యం కమిటీ లను కలెక్టర్ ఏర్పాటు చేశారు. ప్రతినెలా మొదటి శుక్రవారం గ్రామస్థాయి కమిటీలు, రెండో శుక్రవారం మండల స్థాయి మూడో శుక్రవారం డివిజన్ స్థాయి నాలుగో శుక్రవారం జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు. గ్రామ స్థాయి కమిటీలో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన వి.ఆర్.ఓ మహిళా సంరక్షణ కార్యదర్శి, సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎం.పి.టి.సి, ఆశా ఏ.ఎన్.ఎం., అంగన్వాడి, బాలలు మహిళల సంరక్షణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సెర్ప్ లో పనిచేస్తున్న వి.ఓ. పాఠశాల హెడ్ మాస్టర్ స్థానిక పిల్లలు వారి తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు. ఇదే తరహాలో మండల, డివిజన్ కమిటీలను కూడా కలెక్టర్ నియమించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు.

### తాను నడుస్తూ యంత్రాంగాన్ని నడిపిస్తూ.

కేవలం కమిటీలు ఏర్పాటు చేయడంతోనే సరిపెట్టకుండా ‘ బంగారు బాల్యం లక్ష్యాలను, వాటిని చేరుకోవటానికి చేపట్టాల్సిన చర్యలను ఆయా కమిటీల్లోని సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వయంగా కలెక్టరే వివరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా డివిజన్ స్థాయి అవగాహన మీటింగ్స్ నిర్వహించారు. తాను చేస్తున్న ఈ యజ్ఞంలో సార్డ్స్, యునిసెఫ్, చిల్డ్రన్ బిలీవ్, ఐ.జె.ఎం, ఏ.వీ.ఏ, కే. ఎస్.సీ.ఎఫ్, రిలయన్స్ ఫౌండేషన్, ఐ.టీ.సీ, ఎం.వీ.ఎఫ్, గ్రామాలయ, బచ్పన్ బచావో ఆందోళన్ వంటి స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములు చేసి వాటి సహకారం తీసుకుంటున్నారు. మరోవైపు, గత ఏడాది జరిగిన బాలల వారోత్సవాలను రోజుకొక ఇతివృత్తముతో జిల్లావ్యాప్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాదు.వీటి ముగింపు ఉత్సవాలను బంగారు బాల్యం సాధన దిశగా స్వీయ పర్యవేక్షణలో పండుగ వాతావరణంలో ఒంగోలులో ఆమె జరిపించారు.

### వెట్టిచాకిరీపై విజిలెన్స్

వెట్టిచాకిరీ ఏ రూపంలోనూ ఉండకుండా, అసలు బాలలతో ఇలాంటి పనులను ఎంత మాత్రమూ చేయించకుండా చూడటం కోసం కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి ప్రకాశం జిల్లాలోనే అన్సారియా అధ్యక్షతన జిల్లాస్థాయి బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశం గత నవంబరులో జరిగింది. ఇందుకు చర్యలు తీసుకోవటం ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు తన ప్రాధాన్యం ఏమిటో ఆమె తేటతెల్లం చేశారు అంత మాత్రమే కాదు బంగారు బాల్యం కార్యక్రమం క్రింద వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలపై నిరంతర పర్యవేక్షణ కోసం కలెక్టరేట్ లో ఒక రిసోర్స్ సెంటరును కూడా తాజాగా ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇక్కడ లభిస్తుంది. ఈ కేంద్రానికి ఇద్దరు నోడల్ ఆఫీసర్లను కూడా కలెక్టర్ నియమించారు. నీతి ఆయోగ్ తోనూ ఈ రిసోర్స్ సెంటరును అనుసంధానం చేశారు.

### ఇంతకీ ఏమిటీ ఈ స్కోచ్ అవార్డు.

స్కోచ్ అనేది ఒక ప్రైవేట్ స్వతంత్ర సంస్థ. ఈ స్వతంత్ర సంస్థ అందించే పురస్కారాలను ఉన్నత పౌర గౌరవంగా అభిప్రాయపడతారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకత్వం, పరిపాలన, సేవలు తదితర అంశాలలో వ్యక్తులు, ప్రాజెక్టులు, సంస్థల సామర్థ్యానికి, అవి అమలు చేస్తున్న వినూత్న విధానాలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటిస్తుంది. అవార్డుకు ఎంపిక చేయటానికి స్కోచ్ లో ప్రత్యేక జ్యూరీ కూడా ఉంటుంది.

### అవార్డు ఎలా దక్కిందంటే

పరిపాలనాపరంగా జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమం గురించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఈ సంస్థకు ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమ నేపథ్యము, లక్ష్యాలు, అమలు చేస్తున్న తీరు, క్రమంగా సాధిస్తున్న పురోగతిని స్కోచ్ సంస్థ ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ప్రజెంటేషనుతో పాటు పబ్లిక్ ఒపీనియన్, నిపుణుల ఓటింగును కూడా ఈ సంస్థ పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసింది.

జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా బంగారు బాల్యం కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కలెక్టరును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## మయన్మార్ థాయిలాండ్ భూకంపంపై

# ప్రధాని మోదీగ్ర్ఘాంతి

**న్యూఢిల్లీ :** మయన్మార్ థాయిలాండ్‌లలో భూకంపం వల్ల సంభవించిన భయంకరమైన విధ్వంసంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మయన్మార్, థాయిలాండ్ లలో భూకంపం తర్వాత పరిస్థితి గురించి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నానన్నారు.భారతదేశం అన్ని విధాలుగా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఈ విషయంలో, భారత్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు కొనసాగించడం గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖతో చర్చ జరిగింది.

# వీరికి లేదు భయం - తినేశారు చౌక బియ్యం

**- వైకాపా నేతల అక్రమాలపై డీజీపీకి ఫిర్యాదు**

**- బద్వేలు లో కేవలం వారం రోజుల్లో 700 క్వింటాళ్ల చౌక బియ్యం స్వాధీనం**

**- 2 లారీలు సీజ్ చేసిన బద్వేలు పోలీసులు**



**బద్వేలు** ఉమ్మడి కడప జిల్లాలో చౌక బియ్యం అక్రమ రవాణా సంచలనంగా మారింది ఒకవైపు చౌక బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్న పాతాళం వరకు పాతుకుపోయిన చౌక బియ్యం అక్రమ రవాణా మాఫియా ఏమాత్రం లెక్కచేయడం లేదు మిల్లులో అక్రమంగా ఉంచిన బియ్యం నిలువలను అధికారుల కళ్ళు మూసి రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నారు బద్వేలు నియోజవర్గంలో బద్వేలు పట్టణం పోరుమామిళ్ల కలసపాడు కాశినాయన ప్రాంతాల్లో రేషన్ బియ్యం దాచి ఉంచేందుకు చౌక బియ్యం మాఫియా సుమారు 10 వరకు ప్రైవేట్ గోడౌన్లు ఏర్పాటు చేసుకున్నారు ఈ విషయం సంబంధిత అధికారులకు కూడా బాగా తెలుసు ఇటీవల పలు లారీల చౌక బియ్యం అధికారులు పట్టుకున్నప్పటికీ వారు మాత్రం లెక్కచేయడం లేదు ఈ వ్యవహారం పూర్తిగా మితిమీరిపోయి తాజాగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా దృష్టికి వెళ్ళింది అమరావతిలో శుక్రవారం డిజిపిని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఫిర్యాదులో పేర్కొన్న బడ సగ్గర్లతోపాటు విజిలెన్స్ అధికారులు పౌర సరఫరాల శాఖ అధికారులు గుర్తించిన ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు వీరిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని ప్రయత్నాలు సఫలం కాలేదు ప్రస్తుతం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు చౌక బియ్యం విచ్చలవిడిగా అక్రమ రవాణా జరుగుతుంది పోలీసులు విజిలెన్స్ అధికారుల దృష్టిలో స్మగ్లర్ జాబితా ఉన్నప్పటికీ ఏమాత్రం నిఘా పెట్టడం లేదు రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి వీరి వ్యవహారం చేరింది

# విలేకరులపై దాడులు తగదు

**బద్వేలు** రాష్ట్ర వ్యాప్తంగా విలేకరులపై జరుగుచున్న దాడులపై ప్రభుత్వాలు తగు చర్య తీసుకోవాలని కడప జిల్లా ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజా సమస్యలపై జీతభత్యాలు లేకుండా సమస్యల సాధనకై కృషి చేస్తున్న పత్రికా విలేకరులపై దాడిని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని వారు అన్నారు. విజయవాడలో ప్రజాపాలన దినపత్రిక స్టేట్ బ్యూరో పీతల అప్పాజీ పై అక్కడ ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది దాడి చేయడం అనేది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం అని అన్నారు. ఆస్పత్రిలో ఓపి విభాగంలో రోగులు అధికంగా ఉండటం దృష్ట్యా వారికి కనీస సదుపాయాలు కల్పించాలనే విధంగా ఉన్నటువంటి విధానాన్ని వార్త కవరేజ్ కి చేస్తున్న అప్పాజీ పై దాడి చేసి సెల్ఫోన్ లాక్కొని తీవ్ర పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రవ్యాప్తంగా విలేకరులపై జరుగుచున్న దాడులను అరికట్టాలని, విలేకరులకు రక్షణ కల్పించాలని అప్పాజీ పై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విలేకరులకు దాడులను అరికట్టే విధంగా ఒక టీం ఏర్పాటు చేసి న్యాయపరంగా విలేకరులకు భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా విలేకరుల పట్ల ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వారి సేవలు వినియోగించుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి తప్ప విలేకరులపై దాడులు చేయడం అనేది సభ్య సమాజం లో సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా బద్వేల్ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు బత్తలకూరి కేశవయ్య, సిపిఐ నాయకులు ఆకా చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పెద్దులపల్లి శిఖామణి,పడిగ వెంకటరమణ, నానబాల వెంకటేశ్వర్లు, నాగిపోగు ప్రసాద్, డి బిఎఫ్ నాయకులు చిన్నయ్య, యమ్మని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉగాది పండుగ

**కొడిమ్యాల** నేడు తెలుగు సంవత్సరంగా జరుపుకునే పండుగ ఉగాది తెలుగు ప్రజలు ఎంతో భక్తి తో జరుపుకుని చిన్నలు, పెద్దలు ఉదయమే మేల్కొని కొత్త బట్టలు ధరించి ఉగాది పచ్చడిని స్వీకరించి ఫలహారాలు చేసుకుని తిని సాయంత్రం వేళ ఆలయాలకు వెళ్లి పంచాంగశ్రవణం చేస్తారు. ఈ ఉగాది విశ్వవాసు సంవత్సరం పేరుతో పిలుస్తారు. ఉగాదిలో ఉగ’ అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైన రోజే ఉగాది. యుగం అనగా ‘ద్వయం; లేదా ‘జంట’ అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణలు కలిసి యుగం కాగా.. ఆ యుగానికి మొదలు యుగాదిగా మారింది. యుగాది శబ్దానికి ప్రతిరూపంగా కాలక్రమేణా ఉగాదిగా రూపొందింది.ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది.

కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ రోజుకి ఎంతో ప్రాముఖ్యత ఉంది...ఈ రోజే బ్రహ్మ తన సృష్టిని మొదలుపెట్టాడు అని ...అలాగే..ఈ రోజే శ్రీమహావిష్ణువు వేదాలని లోక కళ్యాణం కోసం బ్రహ్మ దేవుడికి అప్పగించాడని ప్రతీతి ..ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని ప్రజలు సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణం చేస్తారు..అలాగే ఈ సంవత్సరం పేరు విశ్వావసు..అనగా విశ్వానికి సంబందించినది అని అర్థం..ఈ సంవత్సరానికి అధిపతి సూర్యుడు.

## పదవ తరగతి పరీక్ష ఆన్సర్ షీట్ల బ్యాగ్ డ్యామేజ్



**ఖమ్మం** సాధరణంగా పదో తరగతి పరీక్షలో క్వశ్చన్ పేపర్ ను పోలీసుల భద్రత నడుమ ఎగ్జాం హాల్ కి అందజేస్తారు. ఎగ్జాం హాల్ లో విద్యార్థులకు అందజేస్తారు.. పరీక్షలు రాసిన తరువాత అన్సర్ షీట్లను సేకరించి ఎగ్జామ్ హాల్ సూపర్ డెంట్ ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, గైరాజరయ్యారు అని లెక్క రాసి బ్యాగ్ లో పెట్టి సీల్ వేస్తారు. ఆన్సర్ షీట్లను పోస్టల్ డిపార్ట్మెంట్ కి అందజేస్తారు. వాటిని బస్సు ద్వారా సెక్యూరిటీతో హెడ్ పోస్ట్ ఆఫీస్ కి పంపించాల్సి ఉంటుంది. అయితే ఆర్ టిసి బస్సు లో అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ఆన్సర్ షీట్ల షీల్ వేసిన బ్యాగు డ్యామేజ్ అయింది. ఖమ్మంజిల్లా లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఎగ్జామ్ పేపర్ లు కొన్ని డామేజ్ అయినట్లు సమాచారం. పేపర్లు డ్యామేజ్ అయితే విద్యార్థుల పరిస్థితి ఏమిటి అనేది ప్రశ్న గా మారింది. అధికారుల తీరు పై విద్యార్థుల ఆగ్రహంగా వున్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంలో

# రెప రెప లాడినా తెలుగుదేశం జెండా

**పుట్టపర్తి :** టీడీపీ 43 వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఊరు వాడ వాడలా టీడీపీ జెండా రెప రెప లాడింది. నియోజకవర్గ వ్యాప్తంగా పుట్టపర్తి మున్సిపాలిటీ తోపాటు ఆరు మండలాల్లో ఊరువాడ వాడల టిడిపి జెండా రెపరెపలాడింది. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వాసుపత్రిలోనూ వృద్ధాశ్రమాలలో పండ్లు బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.టీడీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శనివారం నియోజకవర్గంలోని కొత్త చెరువు లో ముందుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు కొత్త చెరువు మండల టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .అక్కడే టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని జెండాకు వందనం చేశారు. అక్కడి నుంచి పుట్టపర్తి టీడీపీ కార్యాలయం వద్ద 43 వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,నియోజవర్గ టీడీపీ నాయకులు,పుట్టపర్తి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు , కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. మత విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు గారు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఒక ప్రభంజనం సృష్టించిన పార్టీ ఏదైనా ఉందంటే తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. కుల మతాలకతీతంగా పార్టీని స్థాపించి ఏర్పాటుచేసిన తొమ్మిది నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీని మట్టి కల్పించిన ప్రాంతీయ పార్టీ టిడిపి అని పేర్కొన్నారు. అటు రాజకీయాల్లో రంగాల్లో కాకుండా సినీ రంగంలో రాముడిగా కృష్ణుడిగా వెంకటేశ్వరడిగా రాజకుమారుడిగా వివిధ పాత్రల్లో అగ్ర కథానాయకుడిగా ప్రజల్లో తగిన గుర్తింపు తెచ్చుకున్న యుగ పురుషుడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పేదలు కడుపునిండా మూడు పూటలా అన్నం తినాలనే ఉద్దేశ్యంతో కి.లో రూ.2 లకే బియ్యం పథకాన్ని తీసుకొచ్చారు అదేవిధంగా పేదలు నూతన వస్త్రాలు ధరించాలని ఆలోచనతో జనతాదోవ పథకాన్ని సొంత ఇల్లు పేదలకు ఉండాలని ఆలోచనతో ఎన్టీఆర్ పక్కా గృహాన్ని తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి రామారావు అన్నారు. అంతేకాకుండా అన్న నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలె దేశానికి మార్గదర్శక నిలుస్తున్నాయని గుర్తు చేశారు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల వస్తే గృహాలు మండలాల వ్యవస్థ స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్ తో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకు దక్కుతుందని గుర్తు చేశారు. రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన ఎలా ఉంది ప్రస్తుత పాలన ఎలా ఉందో ప్రజలకు అర్థమై ఉంటుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధి తోపాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం గుంతల పడిన రోడ్లకు గంపెడం నన్ను కూడా వేయలేదని గుర్తు చేశారు ఈ కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల కిలోమీటర్ల గుంతలమయమైన రోడ్లను పునర్నిర్మించుకున్నామని తెలిపారు ఈరోజు ఆంధ్రప్రదేశ్ కు పోలవరం జీవనాడి అని తెలిపారు. పోలవరం పూర్తి అయితే రాయలసీమ వంటి సత్య జిల్లా మరో కోస్తా ఆంధ్రగా మారుతుందని తెలిపారు దేశంలో 29 రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా భావించి పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు అన్న నందమూరి తారక రామారావు ఆనాడు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలే నిదర్శనం అన్నారు ఆయన ఆశయ సాధన కోసం మనమంతా పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్లు ఎమ్మెల్యే కలిసిందిరా రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు అక్కడి నుంచి గణేష్ సర్కిల్లో ఉన్న పట్టణమైన నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. సత్యసాయి వృద్ధాశ్రమంలో పలువృద్ధులకు పండ్లు బ్రెడ్లు స్వీట్లు పంపిణీ చేశారు అక్కడనుండి కేర్ సెంటర్ లో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పండ్లు బ్రెడ్లు, స్వీట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులతో ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కొద్దిసేపు వారితో గడిపారు.

అన్ని రకాలుగా అండగా ఉండమని ధైర్యంగా ఉండి త్వరగా కోలుకొని నూతన ఆరోగ్య జీవితాన్ని ప్రారంభించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ టిడిపి నాయకులు పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రత్నప్ప చౌదరి, రూరల్ టీడీపీ కన్వీనర్ విజయకుమార్ , సుబ్రి స్వామి,బెస్త చలపతి,గంగన్న, చెన్నకేశవులు, గంగాధర్ నాయుడు,మహ్మమ్మద్ రఫీ, మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి , మాజీ జెడ్పీటిసి శ్రీరాం నాయక్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య ,కడియాల సుధాకర్ , ఓబులేసు , మాల మనోహర్ ,నాగేంద్ర ,సురేష్ చౌదరి, పుల్లప్ప, కేశవ నాయుడు, కృష్ణ ప్రసాద్ ,నాగరాజు , మహిళా టీడీపీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా బందెల రాజ్ కుమార్



మంథని ( ప్రశ్న న్యూస్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా మంథని మండలం తోట గోపయ్యపల్లి గ్రామానికి చెందిన బందెల రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం పెద్దపెల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనగర రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ ఆధ్వర్యంలోజరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన ఆర్ల సందీప్ కూడా జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికయ్యాడు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా తనను ఎన్నుకోన్న సభ్యులందరికీ రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మంథని డివిజన్లో విద్య రంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తామని రాజ్ కుమార్ తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం

**-అందె భాస్కరా చారి**



మంథని( ప్రశ్న న్యూస్) భారత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం అని ఆపార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మంథని బాధ్యులు అందె భాస్కరాచారి అన్నారు. శనివారం 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని నియోజకవర్గ కేంద్రంలో మంథని మండలం పార్టీ అద్యక్షుడు మాదిరివేణ ఓదెలు అద్యక్షతన ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మతకలహాలతో నెలకో ముఖ్యమంత్రి ని మారుస్తు పాలన గాలికొదిలేసిన సందర్భంలో పార్టీ స్థాపించిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ప్రగతి - ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం. పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి ఆటు పోట్లు సహజమే అని మొక్కవోని దీక్షతో పనిచేసే కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం మేనని అన్నారు. రాబోయో రోజుల్లో తెలంగాణ లో సైతం అధికారంలోకి రావడానికి కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అద్యక్షుడు బుడుగు మహేష్, కమాన్ పూర్, మంథని-ముత్తారం, మలహర్,కాటారం,మహాదేవ పూర్, మహముత్తారం, పలిమెల మండలాలు అద్యక్షులు కంటిపూడి రామకృష్ణ, యుండి రాజమహ్మద్, నారాయణ, మల్లారెడ్డి, సుశీల, ముక్తీశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- ఏర్పాట్లలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు సూచన**

**-గతంలో కంటే ఏర్పాట్లు చాలా బాగున్నాయని హర్షం వ్యక్తం చేసిన ముస్లిం సోదరులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద జరిగే వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కమీషనర్ అన్వేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఈద్గా వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వేసవి నేపథ్యంలో త్రాగునీరు,షామియానాలు, టెంట్లు వేసే విషయంలో రాజీ పడవద్దని,అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశం ఉన్న తరుణంలో వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో టెంట్లు,షామియానాలు, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, వేడుకల్లో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి ఏర్పాట్లు చాలా బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా శానిటేషన్ విషయంలో మున్సిపల్ అధికారుల పనితీరు చాలా బాగుందని కొనియాడారు. ఈ క్రమంలో ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, వస్తాది కృష్ణ, అబ్దుల్ రజాక్, బింగి మహేష్, నామాల పోశెట్టి, అన్నారం శ్రీనివాస్, పులి రాంబాబు, పుల్కం రాజు, తోట రాజు, పీర్ మహమ్మద్, వలీ, అంబాటి చందు, షాహిద్, సాబీర్, బాబున్, ఇర్ఫాన్, ముంజ ఉమేందర్, కొక్కుల బాలు, ఎన్నారం సాగర్, తదితర నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జయవరం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామంలో శనివారం "పౌరహక్కుల దినోత్సవం"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కులమతాలకు అతీతంగా ఐకమత్యంగా కలిసిమెలిసి ఉండాలని, వివక్షత లేని సమాజం కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మారుతి,మండల పంచాయతీ అధికారి రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలు,ఎస్సీ,ఎస్టీ సంఘ సభ్యులు,తదితర

# గ్రామాల అభివృద్ధి కోరుకునేది బీఆర్ఎస్ పార్టీనే..

**- అధికారం కోల్పోతే హైదరాబాద్‌కే పరిమితమైతరు**

**- రచ్చపల్లి గెజిట్‌ను 9 నెలలుగా బయటకు రానియ్యలే**

**- సింగరేణి చరిత్రలోనే కొత్త ప్యాకేజీలు ఇప్పించాం**

**- కాంగ్రెస్ హాయాంలో అనేకగ్రామాలు పునరావాసానికి నోచుకోలే**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





మంథని ( ప్రశ్న న్యూస్) గ్రామాల అభివృద్ధి...ప్రజల బాగోగులు కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలంలో నూతనంగా ఏర్పాటైన ఆర్అండ్ఆర్ కాలనీ రచ్చపల్లికి గ్రామపంచాయతీ గెజిట్ నోటిఫికేషన్ ఫలించిన సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో గ్రామమాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మిర్యాల ప్రసాదరావు, ఉపసర్పంచ్ సదానందం ఆధ్వర్యంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోతాను ఎమ్మెల్యేగా సింగరేణి ప్రభావిత గ్రామమైన రచ్చపల్లికి పునరావాస కాలనీ ఏర్పాటు చేయించామన్నారు. గ్రామాన్ని పొందించి సస్యశ్యామలం చేసి అన్ని సౌకర్యాలు, వసతులతో గ్రామంగా గుర్తింపు తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. ఈనాడు అధికారంలో ఉంటేనే కాంగ్రెస్సోళ్లు గ్రామాల్లో కనబడుతారని, అధికారం కోల్పోతే మంథని ఎమ్మెల్యే హైదరాబాద్‌కు పరిమితం అవుతాడని ఆయన విమర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మిర్యాల ప్రసాద్‌రావు, మాజీ ఉపసర్పంచ్ సదానందంలు రచ్చపల్లికి గ్రామపంచాయతీ గెజిట్ కోసం ఎంతో శ్రమించారని, వారు పడిన కష్టానికి ఈనాడు ఫలితం దక్కిందన్నారు. అయితే గత 9నెలల క్రితమే రచ్చపల్లి గ్రామపంచాయతీగా గెజిట్ వచ్చినా బయటకు రాకుండా తొక్కిపెట్టారని, అయినా గవర్నర్ వద్దకు వెళ్లి గెజిట్‌ను బయటకు తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సింగరేణి ఓసీపీ విస్తరణలో అనేక ప్రబావిత గ్రామాలను సంస్థ స్వాధీనం చేసుకున్నా ఒక్క గ్రామానికి న్యాయం జరుగలేదని, సింగరెడ్డిపల్లి, పెద్దంపేట, మంగలిపల్లి వంటి గ్రామాల ప్రజలు పునరావాసానికి కూడా నోచుకోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తాను ఎమ్మెల్యేగా రచ్చపల్లి, అక్కెపల్లి, లద్నాపూర్ గ్రామాలకు పునరావాస కాలనీలను ఏర్పాటు చేశామన్నారు, అంతేకాకుండా సింగరేణి చరిత్రలో లేని పథకాల అమలు చేశామన్నారు. ప్యాకేజీలు వర్తించని పిల్లలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించామని, స్టూడెంట్ కూలీ, వివాహం అయిన ఆడబిడ్డలకు ప్యాకేజీలు ఇప్పించామని ఆయన గుర్తు చేశారు. ఓట్ల కోసం మాత్రమే కాంగ్రెస్సోళ్లు వస్తరని, డిల్లీ నుంచి గల్లీ వరకు చూస్తే కనుబడుతుందని ఆయన విమర్శించారు. రచ్చపల్లి గ్రామ ఏర్పాటులో ఏ కంట్రీబూషన్ లేని కాంగ్రెస్ నాయకులు ఈనాడు మేమే సిపాయిలమంటూ తిరుగుతున్నారని, తాము ఆలయాలు కట్టిస్తే కళ్యాణాలు, విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో కూర్చుంటామనడం విడ్డూరంగా ఉందన్నారు. సింగరేణి చరిత్రలో రచ్చపల్లి భూ నిర్వాసితులు గొప్ప ఫలితాలు పొందారని, ఈ గ్రామం సింగరేణి భూనిర్వాసితులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. అనంతరం రచ్చపల్లి గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్కృత భాషాభివృద్ధి కి కృషి చేయాలి

**- వేములవాడ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ : ఆవుల మల్లారెడ్డి**

**- ఉద్యోగాలు సాధించిన సంస్కృత అధ్యపకులకు ఘన సన్మానం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల మల్లారెడ్డి అధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో సంస్కృత అధ్యాపకులుగా ఉద్యోగాలు సాధించిన రుచిత,సౌశీల్య, ప్రేమ్ చంద్ లను వేములవాడ సంస్కృత సంస్కృత అధ్యాపకులు డాక్టర్ చందా ప్రకాష్,సంస్కృత ఉపన్యాసాక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృత సంస్కృత భాషాభివృద్ధికి పాడుపడాలని,అనేక మందిని సంస్కృత భాషా అభ్యసించే విధంగా ప్రేరేపించాలని, సంస్కృత భాషా పునర్వైభవాన్ని తీసుకురావాలని,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దివ్యాశీస్సులు సదా వారిపై ఉండాలని ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌని తిరుపతి గౌడ్,జక్కని గణేష్, అల్లాడి చంద్రశేఖర్,శ్రీలత, సురేష్,రాంగోపాల్ రావు, యాదగిరి,తదితర సంస్కృత ఉపన్యాసకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది పండుగ వేడుకలు

**- విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ... బాల కవి సమ్మేళనం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం,అనుపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయురాలు రజిత (తెలుగు సబ్జెక్టు)ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉగాది పచ్చడి, బచ్చాలు పంపిణీ చేశారు. అనంతరం బాల కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు దేవేందర్, మానువాడ శంకర్, కామణి రవీందర్, లక్ష్మీనారాయణ, నిఖిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రీమియర్' కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ ఘనవిజయం



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీలో జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ, బీఎంఎస్ కూటమి ఘన విజయం

సీఐటీయూపై 30 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన బీఆర్ఎస్ కేవీ

బీఆర్ఎస్ కేవీ: 209

సీఐటీయూ: 179

హెచ్ఎంఎస్: 1

బీఎంఎస్: 1

బీఆర్ఎస్ కేవీ విజయంతో కంపెనీ ప్రాంగణంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు జరుపుకున్నారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్



విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## వాణీ విద్యాలయంలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

**- పవిత్రమైన రంజాన్ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేలా కార్యక్రమం**

**- సంస్కృతీ,సాంప్రదాయాలు పెంపొందించేందుకే ముందస్తు వేడుకలు**

**- వాణీ విద్యాలయం కరస్పాండెంట్ : బద్దం అనంతరెడ్డి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్)దేశంలోని హిందూ,ముస్లింల పండుగల విశిష్టతలను విద్యార్థులకు తెలియజేసి ఒకరి మతాలను మరొకరు గౌరవించేలా పాఠశాలలో నిర్వహించే ముందస్తు రంజాన్,ఉగాది వేడుకలు ఎంతో దోహదపడతాయని వేములవాడ పట్టణంలోని వాణీ విద్యాలయం కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ముందస్తుగా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళనంతో చేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం ముస్లిం విద్యార్థులచే హిందూ ముస్లిం విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించేలా రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని రాము పవిత్ర రంజాన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా హిందూ ముస్లింలు కలిసిమెలిసి ఉంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆలై-బలై తీసుకొని పండగ శుభాకాంక్షలను పరస్పరం తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, ప్రిన్సిపాల్ బత్తిని రాము, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు సేఫ్ అని ఖుషీ

## రేవంత్ కామెంట్స్ తో ఊపిరి పీల్చుకున్నారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో చర్చను లేవనెత్తాయి. నిజానికి ఏపీలో గత పదేళ్ల నుంచి కక్షపూరితమైన రాజకీయాలు నడుస్తున్నాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నేతలను జైళ్లలో వేశారు. అలాగే ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ నేతలు వరసగా జైలు బాట పడుతున్నారు. కానీ తెలంగాణలో మాత్రం అనేక కేసులు నమోదవుతున్నా, అనేక కేసులపై విచారణ జరుగుతున్నా ఇప్పటి వరకూ అరెస్ట్ అనేది జరగలేదు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు కూడా అనేక ఆరోపణలు చేశారు. కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులుపై అవినీతి విమర్శలు చేశారు.

### - అనేక కేసుల్లో

ఫోన్ ట్యాపింగ్ పై విచారణ నడుస్తుంది. అలాగే కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై కమిషన్ విచారణ కొనసాగుతుంది. అదే సమయంలో ఫార్ములా వన్ కారు రేసింగ్ వ్యవహారంలో ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అధికారులు కేటీఆర్ తో పాటు ఐఏఎస్ అధికారులను కూడా విచారించారు. కానీ వీటిలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అధికారులను మాత్రమే అరెస్ట్ చేశారు. తప్పించి రాజకీయ నేతలను ఇప్పటి వరకూ టచ్ చేయలేదు. ఇక కాళేశ్వరం పై ఏర్పాటు చేసిన కమిషన్ ఇచ్చే నివేదిక వరకూ వెయిట్ చేయాల్సి ఉండటంతో దానిని పక్కన పెట్టారు. కానీ ఫార్ములా ఇ కారు రేసింగ్ వ్యవహారంలో మాత్రం ఎవరినీ ఇంత వరకూ అరెస్ట్ చేయలేదు. కేటీఆర్ లక్ష్యంగా ఆయన ఈ కేసు నమోదు చేశారని భావించారు.

### - కేటీఆర్ సిద్ధమయినా

కేటీఆర్ కూడా తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. కానీ విచారణ పూర్తయి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ అరెస్ట్ లు జరగలేదు. దీనికి ప్రధాన కారణం స్థానిక సంస్థల ఎన్నికలేనని అంటున్నారు. అవి పూర్తయిన తర్వాత అరెస్ట్ లు జరిగే అవకాశముందని చెబుతున్నారు. అదే సమయంలో అసెంబ్లీలో రేవంత్ రెడ్డి తాను కక్షపూరిత రాజకీయాలకు దిగబోనని ప్రకటించడంతో ఫార్ములా ఈ రేసు కేసులో అరెస్ట్ లు ఉంటాయా? లేదా? అన్న దానిపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. అరెస్ట్ చేస్తే అనవసరంగా సానుభూతి ఏర్పడటమే కాకుండా తాము చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత లేకుండా పోతాయని భావించి రేవంత్ రెడ్డి వెనక్కు తగ్గినట్లు కనిపిస్తుంది. మొత్తం మీద రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఇప్పట్లో బీఆర్ఎస్ ముఖ్యనేతలు ఏ కేసులోనూ అరెస్ట్ అయి జైలుకు వెళ్లే అవకాశం లేదని స్పష్టంగా అర్థమవుతుంది.

# చిన్న జ్వరానికే గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి శోచనీయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చిన్న జ్వరానికి గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే దుస్థితి రావడం శోచనీయమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదో నిదర్శనమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. 83 మంది గురుకుల విద్యార్థులు మరణిస్తే కనీస దిద్దుబాటు చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, ఈ మరణం మరొక ఉదాహరణ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే సమర్థవంతంగా చూసుకోలేని ప్రభుత్వం, 2,000 మంది ఉండే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణను ఎలా చేయగలదని ప్రశ్నించారు. గురుకులాల్లో చదువుతున్న దళిత, బహుజన విద్యార్థుల ప్రాణాలను రక్షించే చర్యలు చేపట్టాలని, మరణించిన విద్యార్థి నిఖిల్ కుటుంబానికి రూ. 15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్‌తో

# భట్టి సమావేశం

### - హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రత పెంపునకు కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సఖుతో సిమ్లాలో సమావేశమైన ఆయన, విద్యుత్ ఒప్పందంపై చర్చించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోన్న నేపథ్యంలో 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప ముందడుగని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ భాగస్వామ్యంతో ఆర్థికంగా లాభదాయకమైన, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్‌తో పోలిస్తే జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతుండగా, జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గుతోందని ఆయన తెలిపారు.హిమాచల్ ప్రదేశ్‌లో జీవనదులు అధికంగా ఉండటం వల్ల ఏడాదిలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతరాయంగా జల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు వీలు కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అడ్డం

- కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల ప్రకటన
- అన్ని పథకాలకు రేషన్ కార్డుతో లింకు
- రేషన్ కార్డులు లేని వాళ్ళ పరిస్థితి ఏమిటో కొత్త రేషన్ కార్డులు జారీ తర్వాతే పథకాలు ప్రకటించాలని విజ్ఞప్తి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్ కార్డుతో లింకు పెడుతుండడంతో కార్డులు లేని వారికి శరాఘాతంగా మారింది. తాజాగా రాజీవ్ యువ వికాసం పథకానికి కూడా రేషన్ కార్డుతో లింకు పెట్టింది. దీంతో రేషన్ కార్డులు లేని నిరుద్యోగులు ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తున్నది. రేషన్ కార్డులు ఇప్పుడు ఇస్తాం.. అప్పుడు ఇస్తాం.. అంటూ ఊరిస్తున్న ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్నా కార్డులు జారీ చేయకపోవడంతో అనేక మంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే చాలామందికి రేషన్ కార్డులు జారీ కాకుండా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దానితోపాటు పాత రేషన్ కార్డులో సవరణలు చేయడానికి కూడా ప్రభుత్వం వీలు కల్పించకపోవడంతో చాలామందికి ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో పాటు రేషన్ కూడా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 50 శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి యూనిట్ను బట్టి రూ.40 నుంచి రూ.80 వేల వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు సైతం ఇటీవల వెల్లడించారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5వ తేదీ వరకు గడువు విధించారు. గతంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి డేటాను వెబ్సైట్ నుంచి తొలగించకపోవడంతో కొత్తగా దరఖాస్తులు ఎంట్రీ కాకపోవడంతో చాలామంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పథకానికి కూడా రేషన్ కార్డులుతో ముడిపెట్టడంతో కార్డులు లేనివారు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రేషన్ కార్డు లేకుండా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే స్వీకరించడం లేదని పలువురు నిరుద్యోగులు తెలిపారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వం అవకాశం ఇచ్చిన రేషన్ కార్డులు లేక చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని ఇప్పుడు ప్రతి చిన్నదానికి రేషన్ కార్డు అడ్డుపెట్టి ఇవ్వడంతో చాలామందికి రేషన్ కార్డులు లేవన్నారు. ఇదే కాకుండా కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు పెట్టాలి కానీ ప్రభుత్వ పాలకులకు కనీస అవగాహన లేకుండా ఇలా పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అన్ని పథకాలకు రేషన్ కార్డుతో లింకు పెట్టి

ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుతో ముడి పెట్టడం కార్డులు లేని వారికి శాపంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో చివరగా 2021లో కొంత మందికి మాత్రమే రేషన్ కార్డులను జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్వహించిన ప్రజాపాలన, గ్రామ, పట్టణ సభల్లో గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం రేషన్ కార్డులు లేని వారి నుంచి సైతం దరఖాస్తులు తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు కార్డులను జారీ చేయలేదు. ఈ ఏడాది జనవరి 26న పైలట్ ప్రాజెక్టులో మండలానికి ఒక్క గ్రామాన్ని ఎంపిక చేసి కార్డులను జారీ చేసింది.

గ్రామ, పట్టణ సభల్లో కొత్తగా మరిన్ని దరఖాస్తులు స్వీకరించారు. రేషన్ కార్డు లేక అనేక మంది 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకు సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం ఇలా ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందలేకపోతున్నారు. ఇప్పటికైన రేవంత్ సర్కార్ పథకాలు ప్రవేశపెట్టేముందు దానికి సంబంధించిన విధివిధానాలను ముందుగానే ప్రకటించి అందరికీ అవకాశం కల్పించే విధంగా చూడాలని లేకుంటే ముందు గా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని పాత రేషన్ కార్డులో సవరణలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై

# సీఐడీ కేసు నమోదు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాపై అక్కడి సీఐడీ కేసు నమోదు చేసింది. ముఖ్యంగా ఆ దేశ పోలీసులు ముందుగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తూ కేసులు పెట్టింది. ఒక్క షేక్ హసీనాపైనే కాకుండా మరో 72 మందిపై కూడా కేసులు నమోదు చేసింది. అయితే ఈ కుట్ర విషయంలోనే షేక్ హసీనాపై ఢాకా కోర్టులో మరో కేసు నమోదు కాగా విచారణ జరిపిన న్యాయస్థానం సీఐడీ దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో సీఐడీ కేసు నమోదు చేసింది. రిజర్వేషన్ల కోటా విషయంలో గొడవలు చెలరేగగా 2024 ఆగస్టు నెలలో నిరసనకారులు ప్రధాని ప్యాలెస్‌ను చుట్టుముట్టారు. దీంతో 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికిన షేక్ హసీనా ఆగస్టు 5వ తేదీన దేశం విడిచి పారిపోయారు. ముఖ్యంగా భారత దేశానికి వచ్చి ఇక్కడే ఆశ్రయం పొందుతోంది. షేక్ హసీనా పదవి వీడిన తర్వాత నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయనే దేశాన్ని పాలిస్తున్నారు. కానీ షేక్ హసీనా తిరిగి అక్కడకు రప్పించేందుకు పెద్ద ఎత్తునే చర్యలు చేపడుతున్నారు. కానీ అవేవీ ఫలించడం లేదు. అయితే ఇటీవలే షేక్ హసీనాకు అత్యంత సన్నిహితుడు, అమెరికా అవామీ లీగ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రబ్బీ ఆలం షాకింగ్ కామెంట్లు చేశారు. ముఖ్యంగా షేక్ హసీనాకు తిరిగి బంగ్లాదేశ్‌కు ప్రధాన మంత్రిగా వస్తున్నారని వివరించారు. అక్కడి యువతరం తప్పు చేసిందని అది వారు కావాలని చేసింది కాదంటూ వెల్లడించారు. మూడు, నాలుగు రోజుల క్రితమే బంగ్లాదేశ్ ప్రభుత్వం కూలిపోబోతుందని తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చెలరేగే అవకాశం ఉన్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. కానీ యూనస్ మాత్రం ఇవన్నీ అవాస్తవాలేనని తేల్చారు. ఈక్రమంలోనే తాజాగా ఆ దేశ పోలీసులు షేక్ హసీనాతో పాటు మరో 72 మందిపై కేసులు నమోదు చేశారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని సర్కారును గద్దె దించేందుకు వీరంతా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కుట్ర వ్యవహారంలో షేక్ హీసీనాపై ఢాకా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదు కాగా సీఐడీ విచారణకు ఆదేశించింది. అయితే గతేడాది డిసెంబర్ 19వ తేదీన షేక్ హీసీనా ఆన్‌లైన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేసిందని జాబ్ బంగ్లా బ్రిగేడ్ పేరుతో వ్యవస్థను ఏర్పాటు చేసిందని సీఐడీ అధికారులు చెబుతున్నారు. చూడాలి మరి ముమ్ముందు ఏం జరగనుంది అనేది.

# కేసీఆర్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు

### - కొడంగల్ లో రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కొడంగల్ నివాసంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" జిల్లా సన్నాహక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడారన్నారు. మహాత్మా గాంధీని చంపినవారిని ప్రోత్సహించేలా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించడం వల్లే దేశంలో సామాజిక పరివర్తన జరిగింది. ప్రజలు కనిపించని దేవుడిగా అంబేద్కర్‌ను కొలుస్తున్నారు. ప్రతీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకుని ఆయనను ఆరాధిస్తున్నారు. అలాంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రతీ చోట సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తిని చాటుతున్నామని సీఎం రేవంత్ చెప్పారు. ముఖ్యమంత్రిగా నాకు ఈ బలం, ఈ శక్తి మీరిచ్చింది. అసెంబ్లీకి వస్తే వినాల్సి వస్తుందని, వింటే పడాల్సి వస్తుందని కేసీఆర్ రావడంలేదు. వచ్చినవాళ్లకు ఓనమాలు కూడా రావు, చెప్పినా నేర్చుకోరు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్‌కు పోయిందని వాళ్లకు దుఃఖం. అందుకే కొడంగల్‌ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. రాష్ట్రమంతా తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా. కొడంగల్‌ను కంచె వేసుకుని కాపాడుకునే బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటారు. పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌కే ఉంటుంది. పదేళ్లలో కొడంగల్‌ను గొప్పగా అభివృద్ధి చేసుకుందాం. ఇక్కడ కొంతమందిని రెచ్చగొట్టి చిచ్చు పెట్టాలని, భూసేకరణను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు అక్కడ ఏర్పాటు చేసే కంపెనీల్లో ఇంటికి రెండు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది. పరిశ్రమలు మన దగ్గర లేకపోవడం వల్లే మన ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారు. ఇక్కడకు పరిశ్రమలు వస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మీ కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చి మీ కళ్లల్లో ఆనందం చూడాలన్నదే నా తాపత్రయం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే ఐదేళ్లలో మరో పదివేల కోట్లతో కొడంగల్‌ను అద్దంలా తీర్చిదిద్దాలన్నది నా కోరిక. మీకంటే నాకు ఎవరూ ఎక్కువ కాదు, నాయకుడిగా మీ ప్రేమ నాకు చాలు. డీజిల్‌కు పైసలు వసూలు చేసినవాళ్లు ఇవాళ కొడంగల్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.అభివృద్ధిని అడ్డుకుంటే అందరం మునుగిపోతామని సీఎం రేవంత్ హెచ్చరించారు. కొడంగల్ భూముల విలువ ఎకరానికి కోటి పెరగాలంటే ఇక్కడ అభివృద్ధి జరగాలి. అభివృద్ధికి అడ్డుపడి ఆపాలని చూసే ఇంటి దొంగలను కొడంగల్ ప్రజలు వదలరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588